Website: www.subhatelangana.in

RNI-TELTEL/2017/72695

బుధవారం
18 సెప్టెంబర్ 2024

ఎడిటర్:
నాగళ్ళ చంద్రశేఖర్

సంపుటి : 8
సంచిక : 132
పేజీలు : 6
వెల : 3/-

# శుభ తెలంగాణ

ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక

మేడ్చల్

Circulated at Hyderabad, Rangareddy, Warangal, Karimnagar, Khammam, Nalgonda, Nizambad, Medak, Adilabad, Mahaboobnagar



## వంట నూనె ధరలు పెంచవద్దు

- అప్పటి వరకు సరిపడా నిల్వలు ఉన్నాయి...
- దిగుమతి సుంకాన్ని అదనుగా తీసుకొని ధరలు పెంచవద్దని సూచన
- మరో 50 రోజుల స్టాక్ ఉందని వెల్లడించిన కేంద్ర ప్రభుత్వం
- రైతుల ప్రయోజనం కోసం సుంకాన్ని పెంచిన కేంద్రం

## ప్రతి నియోజకవర్గానికీ
# ఎంఎస్ఎంఈ పార్కు

- మహిళలకు 5 శాతం.. ఎస్సీ, ఎస్టీలకు 15 శాతం రిజర్వేషన్లు
- అన్ని వసతులతో 'రెడీ టు స్టార్ట్' బిజినెస్ పార్కులు
- నేడు కొత్తవిధానాన్ని ఆవిష్కరించనున్న సీఎం రేవంత్



**శుభ తెలంగాణ హైదరాబాద్**

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) సంబంధించిన నూతన విధానాన్ని సీఎం రేవంత్ రెడ్డి బుధవారం ఆవిష్కరించనున్నారు. హైటెక్ సిటీలోని శిల్ప కళావేదికలో ఈ కార్యక్రమం జరగనుంది. అధికారంలోకి రాగానే పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి సారించిన కాంగ్రెస్ సర్కారు.. పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించే ఎంఎసఎంఈలను మరింత ప్రోత్సహించే లక్ష్యంతో ఇప్పటికే ఉన్నతస్థాయి కమిటీని కూడా నియమించింది. ఈ కమిటీ వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న ఎంఎసఎంఈ విధానాలను అధ్యయనం చేసింది. అలాగే పారిశ్రామిక సంఘాల ప్రతినిధుల సూచనలు స్వీకరించింది. వాటన్నింటి ఆధారంగా కొత్త ఎంఎసఎంఈ విధానానికి రూపకల్పన చేసింది. దాని ప్రకారం.. రాష్ట్రంలో ప్రతి శాసనసభ నియోజకవర్గానికీ ఒకటి చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 119 ఎంఎసఎంఈ పార్కులను సర్కారు ఏర్పాటు చేయనుంది. ఈ పార్కుల్లో మహిళా పారిశ్రామికవేత్తలకు 5 శాతం, ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు 15% రిజర్వేషన్లు అమలుచేస్తారు. అలాగే.. మహిళా - మిగతా3లో



## రూటు మారిన ట్రిపుల్ ఆర్

- రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణభాగం అలైన్‌మెంట్‌లో మార్పు
- మాడ్గుల, మన్నెగూడ ప్రధాన కేంద్రాలుగా మారిన మ్యాప్
- ఆమనగల్ నుంచి కడ్తాల్‌కు చేవెళ్ల నుంచి మన్నెగూడకు.. పాతరూట్ నుంచి పలుచోట్ల పక్కకు జరిగిన అలైన్‌మెంట్
- 189 నుంచి 194కు.. 5 కిలోమీటర్ల వరకు పెరిగిన దూరం
- అలైన్‌మెంట్ మార్పుల వెనుక అసలు మతలబేమిటో..!

**శుభ తెలంగాణ హైదరాబాద్**

ఇతర పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు సాంకేతిక వెసులుబాటు ప్రకారం వెళ్లే రింగు రోడ్డుకు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పూనకం వస్తుంది. అప్పటివరకు ఉన్న అలైన్‌మెంట్లు పాములు తిరిగినట్టుగా అటూ ఇటూ వంకర తిరుగుతాయి. ఇప్పుడూ అదే జరిగింది. రీజనల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్) రూటు మారింది. దక్షిణ భాగంలో ఏకంగా నాలుగైదు కిలోమీటర్ల మేర రోడ్డు పెరిగింది. - మిగతా3లో



## భారత్ నిజాయతీ ఆకట్టుకుంది

- బిల్‌గేట్స్ ప్రశంసలు
- పోషకాహార లోపం సమస్య పరిష్కారంలో మెచ్చుకోలు
- భారత్‌కు 'ఏ' రేటింగ్ ఇచ్చిన మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు
- విద్య విషయంలో బహుశా 'బీ' రేటింగ్ ఇవ్వొచ్చని వ్యాఖ్య

## అబద్ధాల పునాదులపై ఏర్పడిందే
# కాంగ్రెస్ సర్కారు



- సీఎం రేవంత్ తొండి వాదనలపై హరీశ్‌రావు ఆగ్రహం
- 16వ ఆర్థిక సంఘం ముందు మళ్లీ అవే అబద్ధాలను వల్లెవేయడం సిగ్గు చేటు
- రాష్ట్ర ప్రతిష్టను, పరపతిని దిగజార్చేలా వ్యవహరించడం దుర్మార్గం

**శుభ తెలంగాణ హైదరాబాద్**

అబ్దాల పునాదులపై ఏర్పడిందే కాంగ్రెస్ సర్కారు అని.. రాష్ట్రం అప్పుల పాలైందని సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 16వ ఆర్థిక సంఘం ముందు మళ్లీ అవే అబద్ధాలను వల్లెవేయడం సిగ్గు చేటన్నారు. రాష్ట్ర ప్రతిష్టను, పరపతిని దిగజార్చేలా వ్యవహరించడం దుర్మార్గమని మండిపడ్డారు. మెదక్‌లో ఆయన మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం దివాళా తీసిందని, ఆర్థిక సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నట్లు స్వయంగా సీఎం పదే పదే మాట్లాడటం రాష్ట్ర భవిష్యత్తును ప్రశ్నార్థకం చేయడమేనన్నారు. ఈ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. రూ.6.85 లక్షల కోట్ల అప్పుందనే తప్పుడు ప్రచారాన్ని ఇంకెన్నిసార్లు, ఇంకెన్ని రోజులు చేస్తారు రేవంత్ రెడ్డి..? అంటూ నిలదీశారు. పబ్లిక్ మీటింగ్‌లు, ప్రచార సభల్లో.. 16వ ఆర్థిక సంఘం ముందు, చివరికి ప్రజాపాలన దినోత్సవం వేదికగా కూడా అదే తొండి వాదన వినిపించడంతో రాష్ట్రానికి వచ్చే ప్రయోజనం ఏముంది? అని నిలదీశారు. గత అసెంబ్లీ సమావేశాల్లోనే రాష్ట్ర అప్పుల విషయంలో మీరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొడుతూ వాస్తవాలు వెల్లడించానని గుర్తు చేశారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, మూలధన పెట్టుబడి, సంక్షేమాల కొరకు నెట్‌గా చేసిన అప్పు రూ.4,26,499 కోట్లు మాత్రమే అని అసెంబ్లీ వేదికగా ఆన్ రికార్డ్ వివరించానన్నారు.

రాష్ట్రానికి శాపం పెట్టడం ఎంత వరకు సమంజసం

తెచ్చిన అప్పులను మూలధనంగా మార్చి, ఎన్ని ఆస్తులు సృష్టించామో.. ఎంత సంపద సృష్టించామో లెక్కలతో సహా చెప్పానన్నారు. అయినా రూ.6.85లక్షల కోట్ల అప్పు అంటూ.. దివాళా తీసింది అంటూ.. రాష్ట్రానికి శాపం పెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. దివ్యంగా ఉన్న రాష్ట్రాన్ని దివాళా - మిగతా3లో

# సన్నాలకు ఫుల్ గిరాకీ



- రాష్ట్రంలో సన్నరకం వరిధాన్యానికి డిమాండ్
- వరి సాగు రైతుల పాలిట సిరులు కురిపించబోతోంది
- వ్యాపారులు వరికోతలకు ముందుగానే రైతులకు కొంతమొత్తం నగదు అ డ్వాన్సుగా చెల్లించి తామే ధాన్యం కొనుగోలు చేస్తామని ఒ ప్పందాలు
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయరంగం పట్లు తీసుకున్న సానుకూల నిర్ణయాలు రైతులకు పెద్ద ఎత్తున లబ్ధి

**శుభ తెలంగాణ హైదరాబాద్**


వ్యవసాయ ఈసారి వరి సాగు రైతుల పాలిట సిరులు కురిపించబోతోంది.. రాష్ట్రంలో సన్నరకం వరిధాన్యానికి డిమాండ్ పెరుగుతూ వస్తోంది. వ్యాపారులు వరికోతలకు ముందుగానే రైతులకు కొంతమొత్తం నగదు అ డ్వాన్సుగా చెల్లించి తామే ధాన్యం కొనుగోలు చేస్తామని ఒ ప్పందాలు కుదుర్చుకుంటున్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయరంగం పట్లు తీసుకున్న సానుకూల - మిగతా3లో



## త్వరలో అన్ని గ్రామాలకు ఇంటర్నెట్ సదుపాయం

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఫైబర్ నెట్‌వర్క్
- ఈ పైలెట్ గ్రామాల్లో ప్రధానంగా కేబుల్ టీవీ సర్వీస్, కేబుల్ వర్చువల్ డెస్క్‌టాప్ కనెక్టివిటీ, 20 ఎంబీ అన్‌లిమిటెడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ, టెలిఫోన్ సౌకర్యం

# ఢిల్లీ ముఖ్యమంత్రిగా అతీషీ



**న్యూఢిల్లీ :** ఢిల్లీకి మరోసారి మహిళా ముఖ్యమంత్రి కాబోతున్నారు. అరవింద్ కేజ్రీవాల్ ముఖ్యమంత్రి పదవిని వదులుకోవడంతో ఆయన స్థానంలో ఆమ్ ఆద్మీ పార్టీ మంత్రి అతీషికి సీఎం పదవిని అప్పగించాలని నిర్ణయించింది. సమావేశంలో అతిషి పేరును అరవింద్ కేజ్రీవాల్ ప్రతిపాదించగా ఎమ్మెల్యేలంతా లేచి నిలబడి ప్రతిపాదనను ఆమోదించారు. ఢిల్లీకి మూడో మహిళా ముఖ్యమంత్రి అతిషి. ఇంతకు ముందు సుష్మా స్వరాజ్, షీలా దీక్షిత్ ఢిల్లీ సీఎంగా బాధ్యతలు నిర్వహించారు.ఢిల్లీ ఎక్సైజ్ పాలసీలో జరిగిన కుంభకోణంపై ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాలను అరెస్టు చేసిన తర్వాత అతిషి వార్తల్లో నిలిచారు. మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్ రాజీనామా చేసిన తర్వాత, అరవింద్ కేజ్రీవాల్ 9 మార్చి 2023న అతిషి, సౌరభ్ భరద్వాజ్‌లను కేబినెట్ మంత్రులుగా చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో అతిషి విద్య, నీరు, ఆర్థిక, ఖచిఅ, విద్యుత్‌తో సహా మొత్తం 14 మంత్రిత్వ శాఖలను నిర్వహిస్తున్నారు. ఇన్ని శాఖల బాధ్యత కలిగిన ఏకైక మంత్రి అతిషి కావడం విశేషం.అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా ప్రకటన తర్వాత, అతిషి పేరు ముఖ్యమంత్రి పదవి రేసులో ముందంజలో ఉంది. అరవింద్ కేజ్రీవాల్‌కు అత్యంత నమ్మకమైన మంత్రుల్లో అతిషి ఒకరిగా భావిస్తారు. ముఖ్యమంత్రి కేజ్రీవాల్ జైల్లో ఉండగా ఆగస్టు 15న జాతీయ జెండా ఎగురవేసే అవకాశం వచ్చింది. జైలు నుంచి ఢిల్లీ ప్రభుత్వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసేందుకు అరవింద్ కేజ్రీవాల్ తన తరపున అతిషి పేరును పంపించడం ఇదే కారణం. .ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఉన్న నమ్మకం, సాన్నిహిత్యం కాకుండా, అనేక ఇతర అంశాలు అతిషిని కలిసి వచ్చిన అంశాలు. అతిషి ఢిల్లీ ప్రభుత్వంలో మహిళా మంత్రి మాత్రమే కాదు, ప్రస్తుతం ఆమె ఢిల్లీ ప్రభుత్వంలో గరిష్ట సంఖ్యలో శాఖలలో 14 శాఖల బాధ్యతలను నిర్వహిస్తున్నారు. విద్యా శాఖ, ఖచిఅ, నీటి శాఖ, రెవెన్యూ, ప్లానింగ్, ఫైనాన్స్ వంటి ముఖ్యమైన శాఖలను కేజ్రీవాల్ అప్పజెప్పారుఅతిషి ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భవించిన సమయంలోనే పార్టీలో చేరారు. 2013 అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీ మేనిఫెస్టో ముసాయిదా కమిటీలో ఆమె ముఖ్యమైన సభ్యురాలు. పార్టీ ఏర్పాటులో, పార్టీ విధానాలను నిర్ణయించడంలో కూడా ముఖ్యమైన పాత్ర పోషించారు. అనంతరం ఆమ్ ఆద్మీ పార్టీ అధికార ప్రతినిధిగా సమస్యలను వివరించే బాధ్యతను అతిషి స్వీకరించారు. అతిషి అప్పటి ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు సలహాదారుగా కూడా పనిచేశారు. సిసోడియా జైలుకు వెళ్ళిన తర్వాత విద్యా మంత్రిత్వ శాఖ బాధ్యతలు కూడా చేపట్టారు.ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ విజయ్ కుమార్ సింగ్, త్రిప్తా వాహీ దంపతులకు అతిషి జన్మించారు. అతిషి తన పాఠశాల విద్యను న్యూ ఢిల్లీలోని స్ప్రింగ్‌డేల్ స్కూల్‌లో చేశారు. సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో చరిత్రను అభ్యసించారు. చెవెనింగ్ స్కాలర్‌షిప్‌పై ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో మాస్టర్స్ డిగ్రీని పొందారు. కొన్ని సంవత్సరాల తరువాత, విద్యా పరిశోధనలో రోడ్స్ స్కాలర్‌గా ఆక్స్‌ఫర్డ్ నుండి తన రెండవ మాస్టర్స్ డిగ్రీని పొందారు. అతిషి మధ్యప్రదేశ్‌లోని ఒక చిన్న గ్రామంలో 7 సంవత్సరాలు గడిపారు. అక్కడ ఆమె సేంద్రీయ వ్యవసాయం, ప్రగతిశీల విద్యా వ్యవస్థలలో పాలుపంచుకున్నారు. అనేక ఔడూలతో కూడా కలిసి పని చేశారు.

## మరో ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్

# తెలంగాణకు తప్పదా....



**మహబూబ్ నగర్ :** కృష్ణానదికి ప్రధాన ఉపనదిగా ఉన్న తుంగభద్ర నదిపై మరో నీటిపారుదల ప్రాజెక్టుకు పునాదులు పడబోతున్నాయి. అంధ్రప్రదేశ్ , కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుల్లో ఈ ప్రాజెక్టును నిర్మించబోతున్నారు. రెండు రాష్ట్రాల నీటిపారుదల శాఖల అధికారుల మధ్యన ప్రాథమిక చర్చ లు పూర్తయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూ లు జిల్లా మంత్రాలయం నుంచి పంచముఖి వెళ్లే మార్గంపై రాకపోకలు సాగేందుకు వీలు గా కూడా ఈ ప్రాజెక్టును ఉపయోగించనున్నారు. బ్రిడ్జికం రిజర్వాయర్‌గా ఈ ప్రాజెక్ట ను నిర్మించేందుకు డిపిఆర్ సిద్దం చేయాలని నిర్ణయించారు. కృష్ణా నది బేసిన్ పరిధిలో మహారాష్ట్ర , కర్ణాటక , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. అయితే కృష్ణానదీజలాలను ఉపయోగించుకో వాలంటే బేసిన్ ప రిధిలో ఉన్న ఈ నాలుగు రాష్ట్రాల భాగస్వామ్యంతోనే నిర్ణయాలు జరగాల్సివుంది. ఉ మ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయాక కృ ష్ణానదీ జలాలకు సబంధించిన తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నీటివాటాలపై ఇప్పటికే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌లో వాదనలు నడుస్తున్నాయి. రెండు రాష్ట్రాల మధ్య నీటి వినియోగంపై సమన్వయం నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం కృష్ణానదీయాజమా న్య బోర్డును నియమించింది.కృష్ణా నది ప రివాహకంగా ఉన్న ప్రాంతంలో తుంగభద్ర నదిపై ఏ కొత్త ప్రాజెక్టు నిర్మించాలన్న తొలు త కృష్ణాబోర్డులో ప్రతిపాదించాల్సివుంది . తెలంగాణ , ఏపి ప్రభుత్వాల మధ్య ఏకాభిప్రాయం ద్వారానే ఏ ప్రాజెక్టుకైనా అనుమతి పొందాల్సివుంది.అంతేకాకుండా కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి అధ్యక్షతన తెలంగాణ, ఆంధప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు స భ్యులుగా ఉన్న అపెక్స్ కౌన్సిల్‌లో కూడా చ ర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సివుంది. అయితే ఇవేవి లేకుండానే తెలంగాణ రాష్ట్రం తో నామమాత్రంగానైనా చర్చించకుండా, క నీసం సమాచారం కూడా ఇవ్వకుండా ఆం ధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు ముం దుకు పోతున్నాయి. బ్రిడ్జికం బ్యారేజి నిర్మాణంతో తుంగభద్ర నదిలో జలదోపిడికి సిద్దమవుతున్నాయి.కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ నీ టిపారుదల శాఖ మంత్రి బోసరాజు, రాయచూర్ ఎంపి కుమార్ నాయక్ ,కర్నూలు జి ల్లా ఎంపి పంచలింగాల నాగరాజుతోపాటు రెండు రాష్ట్రాల నీటిపారుదల శాఖల అధికారుల మధ్య మంత్రాలయంలో చర్చలు జరిగాయి. తుంగభద్ర నదీజాలను రెండు రాష్ట్రాల్లోని కర్నూలు, రాయచూర్ జిల్లాల్లో ఉపయోగించుకునేందుకు ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేస్తున్నారు. నదిలో బ్రిడ్జికం రిజర్వాయర్ నిర్మించటం ద్వారా ఎన్ని టీఎంసీల నీ టిని నిలువ చేసుకునే అవకాశాలు ఉన్నా యి, రెండు రా?రష్ట్రాల్లో ఎన్ని లక్షల ఎకరాల కు సాగనీటిని అందించే వీలుంది తదితర వి వరాలపై సమగ్ర సర్వే నిర్వహించనున్నారుతుంగభద్ర నదిపై మంత్రాలయం వద్ద బ్రిడ్జి కం బ్యారేజి నిర్మాణం వల్ల ఆ ప్రభావం తెలంగాణ రాష్ట్ర ప్రాజెక్టులపై పడనుంది. కృ ష్ణాపై తెలుగు రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్టులుగా ఉన్న శ్రీశైలం , నాగార్జున సాగర్ ప్రాజెలకు కృష్ణానది తర్వాత దాదాపు తుంగభద్ర నదినుంచే అధికంగా నీటి లభ్యత ఉంటుంది. కృ ష్ణానది బేసిన్ పరిధిలో తెలంగాణ , ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలకు జస్టిస్ బచావత్ ట్రిబ్యునల్ కే టాయించిన 811టిఎంసీల నీటి కేటాయింపుల్లో ఏటా 250టిఎంసీలనుంచి 350టిఎసీ ల వరకూ తుంగభద్ర నదిద్వారానే నీటి ల భ్యత ఉంటోంది. మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, తుమ్మిళ్ల ఎత్తిపోతల ప థకం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప థకం, శ్రీశైలం ఎడమగట్టు కాలువ పథకం , నాగార్జున సాగర్ ఎడమ కాలువ తదితర వా టి ద్వారా తెలంగాణ రాష్ట్రంలో లక్షల ఎకరాలకు సాగునీరు అందాల్సివుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టులకు కేటాయింపుల మేరకు నిక ర జలాలు కూడా అందటం లేదు. గత ఏడా ది సాగునీటి పారుదల మాట అటుంచి తా గునీటి అవసరాలకు సైతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కర్ణాటక ప్రభుత్వాన్ని బతిమాలుకోవాల్సివచ్చింది. ఈ పరిస్థితుల్లో తెలంగాణకు ఎగువన ఆంధ్రప్రదేశ్ , కర్నాటక రాష్ట్రా లు తుంగభద్ర పై మరో కొత్త ప్రాజెక్టు నిర్మా ణం చేపడితే ప్రభావం తెలంగాణ రాష్ట్ర రైతాంగం పైనే కాకుండా తాగునీటికోసం అన్ని వర్గాల ప్రజలపైన పడనుంది.

## వంట నూనె ధరలు పెంచవద్దు




నాలుగైదు రోజులుగా వంట నూనెల ధరలు పెరుగుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. నూనె ధరలు పది శాతానికి పైగానే పెరిగినట్టు తెలుస్తోంది. దీంతో వినియోగదారులు నూనెను కొనాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. ధరలు ఇంకా పెరుగుతాయా? తగ్గే అవకాశం ఉందా? అని వ్యాపారులు కూడా ఆందోళనలో ఉన్నారు. ఇందుకు ప్రధాన కారణం వంట నూనెలపై కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకం పెంచడమే కారణం. దీంతో దిగుమతులు తగ్గి దేశీయ మార్కెట్లో నూనె ధరలు పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం నూనె ధరలపై సంబంధిత అసోసియేషన్లకు కీలక సూచనలు చేసింది. దిగుమతి సుంకం పరిస్థితిని అదనుగా తీసుకొని వంట నూనెల ధరలు పెంచవద్దని సంబంధిత సంస్థలకు కేంద్రం సూచించింది. తక్కువ సుంకానికి ఇప్పటికే దిగుమతి చేసుకున్న వంట నూనెల నిల్వలు సరిపడా మొత్తం మన వద్ద ఉన్నాయని మోదీ ప్రభుత్వం వెల్లడించింది. మన వద్ద దాదాపు 30 లక్షల టన్నుల స్టాక్ ఉందని, ఈ స్టాక్ మరో 45 నుంచి 50 రోజులకు సరిపోతుందని తెలిపింది. కాబట్టి ధరలు పెంచవద్దని సూచించింది. చౌక దిగుమతుల కారణంగా మన దేశంలో నూనె గింజల ధరలు పడిపోతున్నాయి. దీంతో మన దేశంలోని రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రైతులకు ప్రయోజనం కలిగించేందుకు కేంద్రం ఇటీవల వంట నూనెలపై దిగుమతి సుంకాన్ని పెంచింది. ముడి పామాయిల్, సోయాబిన్, సన్ ఫ్లవర్ నూనెపై ఇప్పటి వరకు దిగుమతి సుంకం లేదు. అయితే మన రైతులకు ప్రయోజనం చేకూర్చే ఉద్దేశంతో ఈ నూనెలపై దిగుమతి సుంకాన్ని 20 శాతానికి పెంచింది. పామాయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్ పై 12.5 శాతం నుంచి 32.5 శాతానికి పెంచింది. వీటిపై అగ్రికల్చర్ సెస్ కూడా వర్తిస్తుంది. ఈ క్రమంలో ధరలు పెరుగుతాయని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

## అయోధ్య బాలరాముడికి దుబ్బాక వస్త్రాలతో అలంకరణ

**చేనేత మగ్గంపై నేసిన తెల్లటి వస్త్రాన్ని ఆలయానికి అందించిన దుబ్బాక కంపెనీ**

**ఢిల్లీకి చెందిన ఫ్యాషన్స్ కంపెనీ ద్వారా అందజేత**

**ఈరోజు బాలరాముడిని దుబ్బాక వస్త్రంతో అలంకరించిన అర్చకులు**



అయోధ్య బాలరాముడిని తెలంగాణలోని దుబ్బాకలో తయారైన వస్త్రాలతో అలంకరించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాకలో తయారైన చేనేత వస్త్రాన్ని బాలరాముడికి అలంకరించారు. నాలుగు రోజుల పాటు చేనేత మగ్గంపై కార్మికులు లియా లెనిన్ జరీ అంచుతో కూడిన 15 మీటర్ల తెలుపు రంగు వస్త్రాన్ని తయారు చేశారు. ఢిల్లీకి చెందిన ముక్తిర్ ఫ్యాషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ... దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వస్త్రాలను సేకరించి అయోధ్య బాలరాముడి ఆలయానికి అందిస్తోంది. ఈ కంపెనీ నెలన్నర క్రితం దుబ్బాక హ్యాండ్లూమ్స్ అండ్ హ్యాండీ క్రాఫ్ట్స్ ప్రొడ్యూసర్ కంపెనీని సంప్రదించింది. దీంతో వీరు 15 మీటర్ల తెలుపు రంగు వస్త్రాన్ని సిద్ధం చేసి... ముక్తిర్ ఫ్యాషన్స్ ఇండియాకు అందించారు. దీనిని ఆలయానికి అందించారు. అయోధ్య ఆలయ అర్చకులు ఈరోజు బాలరాముడిని ఈ వస్త్రంతో అలంకరించారు.

## భారత్ నిజాయతీ ఆకట్టుకుంది...




దేశంలో పోషకాహార లోపం సమస్యను పరిష్కరించేందుకు భారత్ చేస్తున్న విశేష కృషిని మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, దాతృత్వవాది బిల్ గేట్స్ ప్రశంసించారు. భారత్ చర్యలు చాలా ఆకట్టుకుంటున్నాయని, ఈ సమస్యను పారదోలేందుకు దృష్టిపెట్టినందుకు 'ఏ' రేటింగ్ ఇస్తున్నానని ఆయన అన్నారు. ఆదాయ స్థాయిని బట్టి పోషకాహార సూచీలలో ఆశించిన దానికంటే వెనుకబడి ఉన్నామని భారత్ ఒప్పుకుంటోందని, ఈ విధంగా నిజాన్ని అంగీకరించడం, సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టడం ఆకట్టుకునే విషయాలని తాను భావిస్తున్నట్టు బిల్ గేట్స్ చెప్పారు. ఇతర దేశాల ప్రభుత్వాల కంటే భారత్ ఈ అంశంపై ఎక్కువ దృష్టి సారించిందని గేట్స్ మెచ్చుకున్నారు. మధ్యాహ్న భోజన విధానాలు, ప్రజా ఆహార విధానాల ద్వారా బలవర్ధకమైన ఆహారాన్ని అందించేందుకు ప్రయత్నిస్తోందని ఆయన ప్రస్తావించారు. సమస్యను పరిష్కరించేందుకు భారత్‌కు ఇప్పటికీ గొప్ప అవకాశం ఉందని, భారత్ కు ఈ విషయంలో తాను 'ఏ' రేటింగ్ ఇవ్వడానికే ఇదే కారణమని పేర్కొన్నారు. గేట్స్ ఫౌండేషన్ 'గోల్ కీపర్స్ రిపోర్ట్-2024' ప్రారంభించిన సందర్భంగా పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఒక ప్రశ్నకు ఈ సమాధానం ఇచ్చారు. విద్య విషయంలో భారత్ తనకు తాను 'బీ' రేటింగ్ ఇచ్చుకుంటుందేమోనని భావిస్తున్నానని బిల్ గేట్స్ అన్నారు. మరింత మెరుగ్గా రాణించాలనే నిజమైన ఉద్దేశం భారత్‌కు ఉందని ఆయన పేర్కొన్నారు.

# రాజీనామా అస్త్రం... ఫ్లస్సా... మైనస్సా...

న్యూఢిల్లీ : జైలు నుంచి విడుదలైన తర్వాత అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మరి కొద్ది రోజుల్లో ఢిల్లీ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో.. అనేక ఆయుధాలను ఆయన రెడీ చేసుకుంటున్నారు. తాను రెండు రోజుల్లో రాజీనామా చేస్తానని ఆదివారం ప్రకటించి దేశ రాజకీయాలలో కలకలం రేపారు.. ఢిల్లీ మద్యం విధానంలో అవకతవకలు చోటుచేసుకున్నాయనే అభియోగాల నేపథ్యంలో ఆయన అరెస్టయ్యారు. అయితే తనపై పడ్డ అవినీతి మరకను తుడుచుకునేందుకు అరవింద్ కేజ్రీవాల్ ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. తన నిజాయితీని నిరూపించుకునేందుకు అరవింద్ ఈ ప్రకటన చేసినట్టు సమాచారం. ప్రజల తీర్పు తనకు అనుకూలంగా ఉండే వరకు ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకుంటారని అరవింద్ చెప్పడం చర్చనీయాంశంగా మారింది. రాజీనామా అస్త్రం ద్వారా ఆయన ఎలాంటి అడుగులు వెయ్యబోతారనేది ఉత్కంఠ గా మారింది. జైల్లో ఉన్నప్పుడు అరవింద్ కేజ్రీవాల్ పదవికి రాజీనామా చేయలేదు. జైలు నుంచి విడుదల తర్వాత ఆయన ఈ ప్రకటన చేయడం సంచలనంగా మారింది.రాజీనామా తర్వాత ఆయన ముందస్తు ఎన్నికలు వస్తాయని అంచనా వేస్తున్నారా? లేదా మరొకరిని తన స్థానంలో కూర్చోబెడతారా? అనే ప్రశ్నలకు స్పష్టత లేదు. ఒకవేళ ఎన్నికలు జరిగే సమయం వరకు ముఖ్యమంత్రి స్థానంలో ఎవరిని కూర్చోబెడతారనేది ఆసక్తికరంగా మారింది.. రాజీనామా ప్రకటనతో ముందస్తు ఎన్నికలకు అరవింద్ కేజ్రివాల్ సిద్ధపడ్డారా? అనే ప్రశ్న అందరిలోనూ తలెత్తింది. అయితే పదవీకాలం మిగిలి ఉండగానే ప్రభుత్వాన్ని రద్దు చేయడం వల్ల ఉపయోగముండదని అరవింద్ కేజ్రీవాల్ భావిస్తున్నట్టు తెలుస్తోంది.. అయితే రాజీనామా ప్రకటన చేసిన తర్వాత కొంత సమయానికే ఢిల్లీ స్పీకర్ రామ్ నివాస్ గోయల్ అరవింద్ కేజ్రీవాల్ ను కలవడం.. చాలాసేపు మాట్లాడటం చర్చకు దారి తీసింది. ఆ తర్వాత రామ్ నివాస్ విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వాన్ని రద్దు చేసే ఆలోచన తమకు లేదని స్పష్టం చేశారు. పదవి కాలం ఉన్నంతవరకు తమ ప్రభుత్వం కొనసాగుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన తర్వాత అరవింద్ కేజ్రీవాల్ పూర్తి సమయాన్ని ఎన్నికల ప్రచారం కేటాయిస్తారని వివరించారు.అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేసి.. తదుపరి ఎన్నికల్లో గెలిచేందుకే అడుగులు వేస్తున్నారనే ప్రచారం కూడా జరుగుతోంది. అయితే దీనిపై ఆప్ నేతలు ఇంతవరకూ స్పందించలేదు. " మద్యం కుంభకోణంలో అరవింద్ కేజ్రీవాల్ ఆరోపణలు ఎదుర్కొన్నారు. జైలుకు వెళ్లి వచ్చారు. ఆయన పార్టీ పంజాబ్ రాష్ట్రంలో అధికారంలో ఉంది. హర్యానాలో అధికారాన్ని దక్కించుకోవాలని భావిస్తోంది. ఇలాంటి సమయంలో ప్రజల్లో భావోద్వేగాలు రెచ్చగొట్టాలి. అందుకు అనుగుణంగా ఆయన రాజీనామా అస్త్రాన్ని వదిలారు. దీనివల్ల ఎంత మేర లాభపడతారో వేచి చూడాల్సి ఉందని" రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# రూటు మారిన ట్రిపుల్ ఆర్

-మొదటిపేజీ తరువాయి

ఇటీవల ఓ కీలక నేత నివాసంలోనే ఈ మార్పునకు అధికారిక ముద్ర పడగా%ొ% తాము బహిరంగంగా ప్రకటించేవరకు సమాచారం బయటికి పొక్కొద్దంటూ ఆర్అండ్‌బీ అధికారులకు గట్టిగానే హెచ్చరికలు జారీ అయినట్టు తెలిసింది. పైకి ఫ్యూచర్ సిటీ కోసమేనంటూ నేతలు చెప్తున్నా.. వాస్తవం వేరే ఉన్నదని ప్రచారం జరుగుతున్నది. నానాటికీ విస్తరిస్తున్న హైదరాబాద్ మహా నగరం పరిధిలో అధునాతన రవాణా వ్యవస్థను మెరుగుపర్చేందుకు కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే రీజినల్ రింగురోడ్డుకు అంకురార్పణ జరిగింది. కేంద్రప్రభుత్వ సహకారంతో అవుటర్ రింగు రోడ్డుకు అవతల 300 కిలోమీటర్లకు పైగా పొడవుతో ట్రిపుల్ ఆర్‌ను ప్రతిపాదించారు. ఈ మేరకు కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే ఉత్తర, దక్షిణ భాగాలకు సంబంధించిన అలైన్‌మెంట్ ప్రతిపాదనలు కూడా కేంద్రానికి వెళ్లాయి. అందులో భాగంగా తొలుత ఉత్తర భాగం సంగారెడ్డి (ఎన్‌హెచ్-65 మీదుగా) %-% తూప్రాన్ %-% గజ్వేల్ %-% చౌటుప్పల్ (ఎన్‌హెచ్-65 మీదుగా) వరకు 158 కిలోమీటర్ల మేర అలైన్‌మెంట్ నిర్ధారణ జరిగింది. ఈ ప్రక్రియ అంతా పారదర్శకంగా జరిగింది. ఎక్కడా ఆరోపణలుగానీ, అనుమానాలుగానీ రాలేదు. దక్షిణ భాగంలో అలైన్‌మెంట్‌కు సంబంధించిన ప్రాథమిక దశ కసరత్తు పూర్తయ్యింది.

ఆ మేరకు ట్రిపుల్‌ఆర్ అలైన్‌మెంట్ మ్యాపునూ విడుదల చేశారు. అందులో దక్షిణభాగం వైపు ట్రిపుల్ ఆర్ ఎలా వెళ్తుందనే వివరాలు కూడా ఉన్నాయి. కాకపోతే దానిని అధికారికంగా సర్వే చేసి నిర్ధారించాల్సి ఉంది. ఇలాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగం వాస్తవానికి 189 కిలోమీటర్లుగా గతంలోనే నిర్ధారించారు. ఎన్‌హెచ్-65 మీదుగా చౌటుప్పల్ నుంచి షాద్‌నగర్- ఆమన్‌గల్ సమీపంలో నుంచి చేవెళ్ల మీదుగా సంగారెడ్డి వరకు రింగును కలపాల్సి ఉంది. గతంలో అధికారికంగా విడుదల చేసిన ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మ్యాపులోనూ ఇదేరీతిన అలైన్‌మెంట్ ఉన్నది. కానీ కొంతకాలం కిందటి నుంచి అలైన్‌మెంట్‌లో మార్పులపై ప్రభుత్వ పెద్దల స్థాయిలో అంతర్గతంగా తర్జనభర్జనలు జరిగినట్టు తెలిసింది. ఈ మేరకు ఏకంగా నాలుగు కిలోమీటర్ల మేర పొడిగింపుతో పలుచోట్ల అలైన్‌మెంట్‌లో మార్పులు చేశారు.

చౌటుప్పల్ నుంచి అలైన్‌మెంట్‌ను గతంలోని పాయింట్ నుంచి 5 కిలోమీటర్ల అవతలకు జరిపారు. ఫలితంగా తక్కళ్లపల్లి- చినమాద్గుల %-% ఆమన్‌గల్- కొందుర్గు- చెంగోముల్- చేవెళ్ల- కొండాపూర్- సంగారెడ్డి వరకు ఉండే అలైన్‌మెంట్ దూరం జరిగింది.

భట్లపల్లి దగ్గర మొదలై కొద్దిదూరం గత అలైన్‌మెంట్ మాదిరిగానే కొనసాగినా%ొ% ఆపై నల్లగొండ జిల్లాలో తక్కళ్లపల్లి నుంచి కిష్టరాంపల్లి వైపునకు జరిగింది. అలా శివన్నగూడ మీదుగా పోవాల్సిన అలైన్‌మెంట్ కురంపల్లి ఎక్స్ రోడ్డు-నల్లచెరువు మీదుగా వెళ్లింది.

రంగారెడ్డి జిల్లాలో నాగిళ్ల నుంచి ఆమన్‌గల్, ఆకుతోటపల్లి లోపల నుంచి తలకొండపల్లి వైపు పాత అలైన్‌మెంట్ ఉన్నది. ఇక్కడ భారీ ఎత్తున మార్పు చేపట్టారు. ఇందులో నల్లచెరువు- సింగంపల్లి మీదుగా ఆకుతోటపల్లి బయటి చాలా దూరం నుంచి తలకొండపల్లి వరకు అలైన్‌మెంట్‌ను మార్చారు.

అలైన్‌మెంట్‌లో తలకొండపల్లి నుంచి కిలోమీటర్ల దూరం వరకు మార్పులు చేశారు.

ఇక సేరిరామకృష్ణాపురం నుంచి చౌలపల్లి వరకు ఎలాంటి మార్పు లేకుండా పాత అలైన్‌మెంట్‌ను కొనసాగించారు.

చౌలపల్లి నుంచి ఏదురుగూడెం వరకు పాత అలైన్‌మెంట్‌లో భారీ మార్పులు చేశారు. టేకులపల్లి-మీర్జాగూడ-చెంగోముల్ గ్రామ సమీపంలో నుంచి సంకేపల్లి మీదుగా వెళ్లాల్సిన అలైన్‌మెంట్ తుమ్మలపల్లి-చిన్న ఉమ్మెంతాల-తిప్పాపూర్-ఆపై చెంగోముల్ పోలీస్‌స్టేషన్ మీదుగా పులిమామిడి, హరిదాస్‌పూర్ మీదుగా సంగారెడ్డికి తీసుకువెళ్లారు. చెంగోముల్ గ్రామం నుంచి పోలీస్‌స్టేషన్ సుమారు ఐదు కిలోమీటర్లకు పైగా దూరం ఉంది. అంటే అలైన్‌మెంట్‌ను నాలుగైదు కిలోమీటర్ల మేర అవతలికి జరిపారు.

గత అలైన్‌మెంట్‌లో ఎక్కడా సాంకేతిక సమస్యలు లేవు. సర్వేనే పూర్తికానందున భూసేకరణ సమస్య తలెత్తినట్టుగా చెప్పలేం. అలైన్‌మెంట్ మార్పు వెనక భారీ వ్యూహం ఉన్నదనేది స్పష్టం. ఫోర్త్‌సిటీ కోసం అలైన్‌మెంట్ మార్చినట్టుగా ప్రభుత్వ పెద్దలు బయట ప్రచారం చేస్తున్నప్పటికీ.. గత అలైన్‌మెంట్ మాత్రమే ఫోర్త్ సిటీకి సమీపంలో ఉన్నది. తాజా అలైన్‌మెంట్ నాలుగైదు కిలోమీటర్ల దూరం పెరిగింది. దీంతో మార్పు వెనక ఉద్దేశం వేరే ఉందనేది బహిరంగ రహస్యం.

# సన్నాలకు ఫుల్ గిరాకీ

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయాలు రైతులకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూర్చుతున్నాయి. సన్నరకం వరిసాగు విస్తీర్ణతను పెంచాలన్న లక్షంతో ప్ర భుత్వం రైతులకు బోనస్ ప్రకటించింది. దీంతో రాష్ట్రంలో రైతులు ఈ సారి దొడ్డు రకం ధాన్యం స్థానంలో పెద్ద ఎత్తు న సన్నరకం ధాన్యం పండించేందుకు మొగ్గు చూపారు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ కింద 57లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరిసాగు చేయించాలని ప్రభుత్వం ప్రాథమిక లక్ష్యాలను నిర్దేశించుకుంది. అయితే వరినాట్ల సీజన్ ముగింపు ధశకు చేరకుంది. ఇప్పటికే వరినాట్లు 59లక్షల ఎకరాలకు మిం చాయి. ప్రభుత్వ ప్రాథమిక లక్షలో ఇప్పటికే వరిసాగు విస్తీర్ణం 104.52శాతానికి చేరుకుంది. మరో వారం పదిరోజుల్లో వరిసాగు 60లక్షల ఎకరాలకు చేరుకునే అవకాశాలు ఉన్నట్టు వ్యవసాయశాఖ అంచనా వేసింది. రాష్ట్రంలో ఖరీఫ్‌లో సాగు చేసిన వరి ముందస్తుగా నాటు వేసిన ప్రాంతాల్లో అక్టోబర్ చివరి నుంచి వరికోతలు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. సన్నరకం ధాన్యానికి పెరిగిన డిమాండ్ నేపథ్యంలో ప్రైవేటు వ్యాపారులు వరికోతలకు ముందుగానే మేల్కొంటున్నారు. రైతులతో ధాన్యం కొనుగోళ్లకు అగ్రిమెంట్లు కుదుర్చుకుని అ డ్వాన్సులు చెల్లించేందుకు సిద్ధపడుతున్నారు. ఇప్పటికే కొ న్ని జిల్లాల్లో క్వింటాలు ధాన్యానికి రూ.2600నుంచి రూ. 2800 చొప్పున ధరతో అగ్రిమెంట్లు చేసుకుంటున్నట్టు స మాచారం. వాతావరణ పరిస్థితలను బట్టి ఎకరానికి ఈ సారి 30క్వింటాళ్ల వరకూ దిగుబడి లభించే అవకాశాలు ఉన్నట్టు ముందస్తు అంచానాలు వేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరమీద రూ.500అదనంగా చెల్లిస్తామని ప్రకటించింది. దీంతో ప్రైవేటు వ్యాపారులు సన్నరకం ధాన్యం కోసం ముందుగానే పోటీలు పడుతున్నారు. రాష్ట్రంలో



సాగులోకి వచ్చిన వరిలో 60శాతం మేరకు సన్నరకాలే ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం సన్నరకాల ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ధర ప్రకటించటం వరిసాగు రైతుల్లో పెద్ద మార్పునకు బీజం వేసింది. ఈ సారి అధికంగా తెలంగాణ సోన (ఆర్ఎన్ఆర్15048),వరంగల్ సాంబ, వరంగల్ సన్నాలు, సాంబామసూరి(బిపిటి5204)చ జగిత్యాల ,హెచ్ఎంటి ,మార్టూరు సాంబ, ఎంటియు, సోమనాధ్, కరీంనగర్ సాంబ, అజన, ప్రత్యూమ్న, సుంగంధ సాంబ, కేపిఎస్,రాజేంద్రనగర్4, కూరం , సిద్ధి, జేజిఎల్, తదితర33రకాల సన్నవరిని రైతులు సాగు చేశారు. రాష్ట్రంలో అత్యధికంగా నల్లగొండ జిల్లాలో ఈ సారి 4.75 లక్షల ఎకరాల్లో వరినాట్లు పడ్డాయి. నిజామబాద్ జిల్లాలో 4.29లక్షల ఎకరాలు, సూర్యాపేట జిల్లా 3.34లక్షల ఎకరాలు. సిద్దిపేట జిల్లాలో 3.41లోల ఎకరాలు, కామారెడ్డిజిల్లాలో 3.11లక్షల ఎకరాలు, జగిత్యాల జిల్లాలో 3లక్షలు, మెదక్‌లో 2.81లోలు, కరీంనగర్‌లో 2.73లక్షలు సాగులోకి వచ్చాయి. రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో కూడా గత ఏడాది ఖరీఫ్‌కంటే ఈ సారి ఖరీఫ్‌లో సన్నరకం వరిసాగువైపే రైతులు మొగ్గ చూపారు.

# అబద్ధాల పునాదులపై ఏర్పడిందే కాంగ్రెస్ సర్కారు..

-మొదటిపేజీ తరువాయి

తీసిందని ప్రచారం చేయడం సీఎంగా మీకు తగునా? ఇది పాపం కాదా? అంటూ ధ్వజమెత్తారు. కేవలం అప్పుల గురించి మాట్లాడున్నారని.. కానీ 9ఏండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే తలసరి ఆదాయంలో అగ్రస్థానంలో నిలిచిన విషయాన్ని ఎందుకు చెప్పరు నిలదీశారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీళ్లు అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్న విషయాన్ని ఎందుకు చెప్పరు. తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న విషయాన్ని ఎందుకు చెప్పరు? అప్పులను మూలధనంగా మార్చి తెలంగాణకు తరగాని ఆస్తిని సృష్టించామన్న విషయాన్ని ఎందుకు చెప్పరు? ప్రశ్నించారు. రాష్ట్రం దివాళా తీసిందన్న మీ మాటలు విని పెట్టుబడులు పెట్టడానికి ఎవరైనా వస్తారా? రాజకీయ కక్షల కోసం రాష్ట్ర భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తారా? భావి తరాలకు శిక్ష వేస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

డొల్ల కంపెనీల్లో బోగస్ పెట్టుబడులు పెట్టినంత ఈజీ కాదు

విదేశాలకు వెళ్లి ఇక్కడి డొల్ల కంపెనీల్లో బోగస్ పెట్టుబడులు పెట్టినంత సులువు కాదు రాష్ట్ర ప్రతిష్టను కాపాడటం అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై మీ బాధ్యత లేని వ్యాఖ్యలతో ఇప్పటికే పలు కంపెనీలు ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లాయని.. మీ అనాలోచిత చర్యలతో రియల్ ఎస్టేట్ కుదేలైందని.. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఎప్పుడూ అగ్రస్థానంలో ఉండే తెలంగాణ, మీ పాలనలో టాప్ పది స్థానంలో కూడా స్థానం దక్కించుకోలేక పోయిందన్నారు. దీనికి మీ దివాళాకోరు వ్యాఖ్యలు, చేతగాని తనం కారణం కాదా? అంటూ నిలదీశారు. రాజకీయ కక్ష సాధింపు కోసం రాష్ట్ర ప్రయోజనాలను సైతం పణంగా పెట్టే గొప్ప ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడపడమంటే చిల్లర మల్లర వ్యాఖ్యలు చేయడం, ప్రతిపక్షాల మీద నోరు పారేసుకోవడం కాదన్నారు. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అని.. రాష్ట్ర ప్రతిష్టను, గౌరవాన్ని మరింత పెంచే విధంగా వ్యవహరించండి అంటూ హితవు పలికారు. ఇది మీకే కాదు, రాష్ట్ర భవిష్యత్తుకు కూడా మంచిదన్నారు. రాష్ట్ర అప్పులపై మీకు అవగాహన కల్పించేందుకు మరోసారి వాస్తవాలను మీకు పంపిస్తున్నానని.. చదువుకొని, అధికారులతో సమీక్షించుకోవాలని కోరారు. దయచేసి తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చిత్రీకరించవద్దని, ప్రతిష్ఠ దిగజార్చవద్దని తెలంగాణ ప్రజల పక్షాన కోరుతున్నానన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ అప్పును తెలివిగా బీఆర్ఎస్ ఖాతాలో వేశారు.. సర్కారుపై హరీశ్‌రావు విమర్శలు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న అప్పును తెలివిగా బీఆర్ఎస్ ప్రభుత్వ ఖాతాలో వేశారని రేవంత్‌రెడ్డి సర్కారుపై మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. మెదక్‌లో ఆయన మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందంటూ సీఎం రేవంత్, కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆయన ఖండించారు. ఈ సందర్భంగా తెలంగాణ అప్పులు- వాస్తవాలను మరోసారి ప్రభుత్వం తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. డిసెంబర్ 23న విడుదల చేసిన శ్వేతపత్రంలో నాలుగు రకాల అప్పులు చూపించారని.. రెండు రకాల అప్పులు ప్రభుత్వం చెల్లించాల్సిన అవసరం లేదని, శ్వేత పత్రలో క్లియర్‌గా మెన్షన్ చేశారన్నారు. మీరు ఇచ్చిన శ్వేతపత్రంలోనే గవర్నమెంట్ హామీలేనివి, గవర్నమెంట్ కట్టనివి రూ.59,414 కోట్లు అని చెప్పారని గుర్తు చేశారు. గవర్నమెంట్ హామీ ఉండి, గవర్నమెంట్ కట్టాల్సిన అవసరం లేనివి రూ.95,462కోట్లు అని చెప్పారని.. అంటే ప్రభుత్వం కట్టాల్సిన అవసరం లేని అప్పులు 1,54,876కోట్లు అని గుర్తు చేశారు. సీఎం చెప్పిన రూ.6,71,757 కోట్ల అప్పుల నుంచి గవర్నమెంట్ కట్టాల్సిన అవసరం లేని రూ.1,54,876 కోట్లను తీసేస్తే మిగిలిన అప్పు రూ.5,16,881 కోట్లు మాత్రమేనన్నారు. ప్రభుత్వం శ్వేతపత్రంలో రాష్ట్రం ఏర్పడే నాటికి రూ.72,658 కోట్ల అప్పు తెలంగాణకు గత ప్రభుత్వాల నుంచి సంక్రమించింది అని చెప్పారని.. రూ.5,16,881 కోట్ల ప్రభుత్వం కట్టాల్సిన అప్పు నుంచి వారసత్వంగా వచ్చిన రూ.72,658 కోట్ల అప్పును తీసివేస్తే రూ.4,44,223 కోట్ల అప్పు ఉంటుందన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు ఎస్పీవీ (స్పెషల్ పర్పస్ వెహికిల్స్)ల ద్వారా గత ప్రభుత్వాలు చేసిన అప్పు రూ.11,609కోట్లు అని తెలిపారు. ఈ మొత్తాన్ని కూడా రూ.4,44,223 కోట్ల నుంచి తీసివేస్తే.. రూ.4,32,614 కోట్లు మిగులుతుందన్నారు. శ్వేతపత్రంలో ఎఫ్ఆర్‌బీఎం అప్పులు మార్చి 31, 2024 వరకు ఉన్న బడ్జెట్ ఎస్టిమేట్స్‌ను తీసుకున్నారని.. శ్వేతపత్రం డిసెంబర్‌లోనే విడుదల చేశారనేది మనందరికీ తెలిసిందేనన్నారు. ఈ శ్వేతపత్రంలో తెలివిగా కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న రూ.6,115 కోట్ల అప్పును బీఆర్ఎస్ ప్రభుత్వంలో జమ చేశారని.. కాంగ్రెస్ తీసుకున్న రూ.6,115 కోట్లను.. రూ.4,32,614 నుంచి తీసివేస్తే రూ.4,26,499 కోట్ల అప్పు మిగులుతుందన్నారు. అంటే తొమ్మిదిన్నరేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ.4,26,499 కోట్లు మాత్రమేనన్నారు. కానీ, పదే పదే రూ.6,71,757 కోట్లు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ రూ.4.26 లక్షల కోట్లలో ఉదయం స్కీం రూ.9వేల కోట్లు, 2019-20 15వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లను కేంద్ర ప్రభుత్వం చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పు రూపంగా రూ.2,459కోట్ల అప్పు తీసుకోవాల్సి వచ్చిందన్నారు.

## ప్రతి నియోజకవర్గానికీ ఎంఎస్ఎంఈ పార్కు

-మొదటిపేజీ తరువాయి

స్వయంసహాయక సంఘాలు ఎంఎసఎంఈలుగా మారేందుకు సహకారం అందిస్తారు. ఇక.. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా పరిశ్రమలు ఆధునీకరణకు రూ.100 కోట్లతో ప్రత్యేక నిధిని ప్రకటించనున్నారు.

**ఆరు రంగాలపై..**

కొత్త విధానంలో భాగంగా.. ఫార్మా, ఫుడ్ ప్రాసెసింగ్, టెక్స్‌టైల్‌తో పాటు ఉపాధి అవకాశాలు ఎక్కువగా అందించే మొత్తం ఆరు రంగాలపై ప్రభుత్వం దృష్టి సారించనుంది. ఈ రంగంలోని పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించనుంది. పారిశ్రామిక రాయితీలు, విద్యుత్తు, జీఎస్టీ, ఆదాయపు పన్ను సబ్సిడీల వంటివి కొత్త విధానంలో ఉండనున్నాయి.

**రెడీ టు స్టార్ట్ ఎంఎస్ఎంఈ పార్కులు..**

పరిశ్రమల ఏర్పాటు మరింత సులభతరం చేసేందుకు.. వెంటనే కార్యకలాపాలు ప్రారంభించేందుకు.. రెడీ టు స్టార్ట్ పార్కులను ప్రకటించనున్నారు. ఇందులో అన్ని వసతులనూ ప్రభుత్వమే సమకూరుస్తుంది. ఎలక్ట్రానిక్స్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌చేంజ్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ఐటిఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు స్థానిక ఎంఎస్ఎంఈ పార్కుల్లో ఉపాధి అవకాశాలు లభించేలా చేయనుంది. ఎంఎస్ఎంఈల సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించడమే లక్ష్యంగా జిల్లా పరిశ్రమల కేంద్రాల్లో హెల్ప్‌డెస్కులను ఏర్పాటు చేయనుంది. ప్రభుత్వ రంగ సంస్థలు, హాస్టళ్లు, విద్యాసంస్థలకు కావాల్సిన సరుకులు పొందేందుకు స్థానిక ఎంఎసఎంఈలకు ప్రాధాన్యమిస్తారు. ప్రభుత్వ టెండర్లలో ఈఎండీ లేకుండా అనుమతిస్తారు. ఎంఎసఎంఈ పార్కులు, పరిశ్రమలను స్కిల్ వర్సిటీతో అనుసంధానం చేస్తారు.

## త్వరలో అన్ని గ్రామాలకు ఇంటర్నెట్ సదుపాయం

**కరీంనగర్** : కేంద్ర ప్రభుత్వ సహకారంతో త్వరలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఫైబర్ నెట్‌వర్క్ అందుబాటులోకి తెచ్చి ఇంటర్నెట్ కనెక్షన్ల సదుపాయం కల్పిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్‌లో ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న అనంతరం స్థానిక ఆర్అండ్‌బీ గెస్టు హౌస్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఫైబర్ నెట్‌వర్క్‌ని విస్తరించి 20 ఎంబీ ఇంటర్‌నెట్ కనెక్టివిటీ సదుపాయాన్ని అందించాలని ఐటీ శాఖ కృషి చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సూచన మేరకు రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా సంగుపేట, నారాయణపేట జిల్లా మద్దూరు, పెద్దపల్లి జిల్లా అడవి శ్రీరాంపూర్ గ్రామాలను పైలెట్‌గా ఎంపిక చేసుకున్నామని, ఈ గ్రామాల్లో పూర్తి స్థాయిలో నెట్‌వర్క్ విస్తరిస్తున్నామని చెప్పారు. ఈ పైలెట్ గ్రామాల్లో ప్రధానంగా కేబుల్ టీవీ సర్వీస్, కేబుల్ వర్చువల్ డెస్క్‌టాప్ కనెక్టివిటీ, 20 ఎంబీ అన్‌లిమిటెట్ ఇంటర్‌నెట్ కనెక్టివిటీ, టెలిఫోన్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. అదనంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ మూడు గ్రామాల్లో 360 డిగ్రీస్‌లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను ఉపయోగించి సీసీ కెమెరాలు అమర్చుతున్నామన్నారురెండు నెలల్లో పైలెట్ ప్రాజెక్టు పూర్తి చేసి అక్కడ ఎదురయ్యే మంచి చెడులను, సాంకేతిక పరమైన లోపాలను గుర్తించి, ఇంకా ఎలాంటి సదుపాయాలు కల్పిస్తే బాగుంటుందా అనే విషయాలను పరిశీలిస్తున్నామన్నారు.

## పొలిటికల్ ఎపిసోడ్‌ను టర్న్‌చేసుకునే ప్రయత్నం

**హైదరాబాద్** : కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య యుద్ధంలో బీజేపీ ఎంట్రీ తెలంగాణ పాలిటిక్స్‌లో రకరకాల అనుమానాలకు తెరలేపింది. పార్టీ ఫిరాయింపుల ఎపిసోడ్‌లో ఇద్దరు ఎమ్మెల్యేల గొడవ హాట్ హాట్‌గా సాగుతుండగా, ఈ రగడకు ఓ మంత్రి కారణమనే అర్థం వచ్చేలా ట్వీట్ చేసిన బీజేపీ వివాదాన్ని ఇంకో టర్న్ తిప్పింది. ఆ రెండు పార్టీల మధ్యలోకి బీజేపీకి ఎందుకొచ్చింది..? రాష్ట్ర మంత్రిని ఎందుకు టార్గెట్ చేసింది? పొలిటికల్ ఎపిసోడ్‌ను తనవైపు టర్న్‌చేసుకునే ప్రయత్నమా? పార్టీ ఫిరాయింపులు.. వలస ఎమ్మెల్యేల అనర్హతపై మూడు రోజులుగా జరుగుతున్న రచ్చను బీజేపీ మరో మలుపు తిప్పిందంటున్నారు. ఈ ఎపిసోడ్‌లో తమ పార్టీ వెనకబడిందనే ఆలోచనతో ఉన్న కమలనాథులు? ఎమ్మెల్యేల రగడలోకి తాము ఎంట్రీ ఇవ్వడంతోపాటు కాంగ్రెస్‌లోని సీనియర్ నేతలను లాగడమే రాజకీయంగా ఇంట్రెస్టింగ్‌గా మారింది. రెండు పార్టీల మధ్య రాజకీయ గొడవలో బీజేపీ జోక్యం చేసుకోవడంపైనే రకరకాల చర్చ జరుగుతుండగా, అందులోకి కాంగ్రెస్ మంత్రులను ఇన్వాల్వ్ చేయడం వెనుక అసలు ఉద్దేశమేంటని నేతలు ఆరా తీస్తున్నారు. ఎవరి మేలు కోరి బీజేపీ ఇలాంటి స్కెచ్ వేసింది? మూడు రోజుల రచ్చలో తమ పార్టీ చర్చ లేదనే ఆలోచనతోనే ఎంట్రీ ఇచ్చిందా? లేక ఇంకేమైనా కారణాలు ఉన్నాయా? అనేది ఎవరికీ అంతుచిక్కడం లేదు. రాష్ట్ర బీజేపీలో కొందరు పెద్దలకు.. కాంగ్రెస్ ప్రభుత్వంలోని కీలక నేతలకు మధ్య సత్సంబంధాలు ఉన్నాయనే ప్రచారం ఉంది. ఈ ప్రచారానికి తగ్గట్టే కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ మెతక వైఖరి వహిస్తుందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఇదే సమయంలో బీఆర్ఎస్, బీజేపీ మధ్య అవగాహన ఉందని కాంగ్రెస్ విమర్శలు గుప్పిస్తోంది. ఇలా ప్రతి పొలిటికల్ ఇష్యూలోనూ మూడు పార్టీల మధ్య విమర్శలు, ప్రతివిమర్శలు వినిపించేవి. ఐతే తాజా పొలిటికల్ రచ్చలో ఎక్కడా బీజేపీ పాత్ర కనిపించలేదు. అసలు ఆ పార్టీ నేతల మాట్లాడేందుకు కూడా చాన్స్ దక్కలేదు. ఈ పరిస్థితుల్లో పొలిటికల్‌గా తమ పార్టీ ఉనికిని చాటుకోవాలని డిసైడ్ అయిన కమలనాథులు?. ఇష్యూని డైవర్ట్ చేసేలా ప్లాన్ చేశారంటున్నారు. అందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వెనుక కాంగ్రెస్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉన్నారనే ఆలోచన కల్పించేలా ఎక్స్‌లో ట్వీట్ చేశారు కమలనాథులు. బీజేపీ అధికారిక ఖాతాలోనే ఈ ట్వీట్ చేయడం ద్వారా మూడు రోజులుగా కొనసాగుతున్న రచ్చ తనవైపు టర్న్ అయ్యేలా చేశారు బీజేపీ నేతలు. తమ పార్టీ ఉనికి చాటుకునే ప్రయత్నంలో బీజేపీ నేతలు రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌ను ఎందుకు టార్గెట్ చేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలకు బీజం వేయాలనే ఆలోచనతోనే బీజేపీ ఈ విధంగా ట్వీట్ చేసిందని హస్తం పార్టీ నేతలు విమర్శలు చేస్తున్నారు. అయితే ఇందుకోసం మంత్రి ఉత్తమ్‌ను ఎంచుకోవడమే ఎవరికీ అంతుచిక్కడం లేదు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి బంధుత్వాన్ని రాజకీయాలకు ముడిపెట్టడమేంటని కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో బలపడి ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలని ప్లాన్ చేస్తున్న బీజేపీ? ఆ స్థాయిలో పనితీరు కనబరచడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కేంద్ర మంత్రిగా ఉండటంతో ఎక్కువగా రాష్ట్ర రాజకీయాలపై దృష్టి పెట్టలేకపోతున్నారు. దీంతో బీజేపీ నేతలు ఎవరికివారే యమునా తీరే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు వంటివారు అప్పుడప్పుడు రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ తామున్నామనే భావన కల్పిస్తున్నా.. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాడిన స్థాయిలో ఇప్పుడు పోరాడటం లేదని అంటున్నారు. దీంతో ఎమ్మెల్యేల రగడలోకి ఉద్దేశపూర్వకంగా బీజేపీ చొరబడిందని అంటున్నారు. ఇందుకోసం రాష్ట్రంలోని సీనియర్ మంత్రిని లక్ష్యంగా చేసుకుంటే? ఇష్యూలోని సీరియస్‌నెస్ పెంచొచ్చని ప్లాన్ చేసివుంటుందని అంటున్నారు. ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డితో ఉత్తమ్‌కు బంధుత్వం ఉండటం వల్ల ఆయనను టార్గెట్ చేయడం ద్వారా రెండు పార్టీలను ఇరుకున పెట్టొచ్చని బీజేపీ వ్యూహం పన్నిందని అంటున్నారు. అనుకున్నట్లే పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చ జరుగుతున్నప్పటికీ అది బీజేపీనే ఇబ్బందుల్లోకి నెట్టిందనే చర్చ సాగుతోంది. కాంగ్రెసులోని మరెవరికోసమో ఉత్తమ్‌ని బీజేపీ టార్గెట్ చేసిందనే గుసగుసలు ఆ పార్టీలోనే వినిపిస్తున్నాయి. మరోవైపు బీజేపీ ట్వీట్ తో ఆత్మరక్షణలో పడిన కాంగ్రెస్ ఎలాంటి ఎదురుదాడి చేస్తుందనేది చూడాల్సివుంది.

## గులాబీలో హరీష్ రావుకు కీలక బాధ్యతలు

**హైదరాబాద్** : అధికారం కోల్పోయాక బీఆర్ఎస్‌లో సమీకరణలు పూర్తిగా మారిపోతున్నాయి. ఉద్యమకాలం నుంచి మొన్నటి లోక్‌సభ ఎన్నికల వరకు కారుని పరుగులు పెట్టించిన కేసీఆర్.. స్టీరింగ్ వదిలేసి ఫాంహౌస్‌కి పరిమితమయ్యారు. అప్పట్లో చిన్నబాస్‌గా ఫోకస్ అయిన కేటీఆర్ ప్రెస్‌మీట్లు, సోషల్‌మీడియా పోస్టులతో సరిపెట్టేస్తున్నారు. సరిగ్గా ఇలాంటి పరిస్థితుల్లో హరీష్‌రావు దూకుడు గులాబీశ్రేణుల్లో జోష్ నింపుతోంది. గులాబీ పార్టీకి అన్నీతానే అయినట్లు వ్యవహరిస్తున్న హరీష్‌రావును ప్రశంసలతో ముంచెత్తుతూ ఆయన అభిమానులు సోషల్ మీడియాలో చేస్తున్న హడావుడితో గులాబీ బాస్ ఇక రిటైర్ మెంట్ తీసుకున్నట్లేనా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పాడి కౌశిక్‌రెడ్డి ఎపిసోడ్లో నేను సైతం అంటూ ఎంటర్ అయి సైబరాబాద్ సీపీ కార్యాలయం ముందు ఆందోళన చేసిన తన్నీరు హరీష్‌రావుని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ టైంలో జరిగిన తోపులాటలో ఆయన గాయపడ్డారు.

# ఇప్పటివరకు ఎవరికీ తెలియని రూల్..
# పోలీసు స్టేషన్‌లో మీ ఫోన్‌తో వీడియోలు తీయొచ్చు




: అధికారిక రహస్యాల చట్టం 1923 ప్రకారం పోలీస్ స్టేషన్లలో వీడియోలు, ఫోటోలు తీయడం నేరం కాదని బాంబే హైకోర్టు తీర్పునిచ్చింది. కాబట్టి, చట్టబద్ధంగా చెప్పాలంటే, పోలీస్ స్టేషన్లలో పోలీసుల వీడియో రికార్డింగ్ లను అనుమతించాల్సి ఉంటుంది.

దేశంలో పౌరుల రక్షణ, సంఘంలో శాంతిభద్రతలను కాపాడటం కోసం పోలీసు వ్యవస్థ ఉంది. ప్రజల కోసం భారత ప్రభుత్వం తీసుకువచ్చిన వ్యవస్థల్లో ఇది ఒకటి. పోలీసులన్నా, పోలీసు వ్యవస్థలన్నా ఇప్పటికీ చాలా మందిలో భయం ఉంటుంది. ప్రజా రక్షకులు అనే పేరు మాత్రమే కానీ, ఇప్పటివరకు జరిగిన అనేక ఘటనల కారణంగా పోలీసులంటే ఒకరకమైన భయాన్ని ప్రజల్లో సృష్టించారు. ఇక పోలీసు స్టేషన్ అంటే పారిపోయే వారు చాలా మందే ఉన్నారు. ఏదైనా సమస్య వచ్చినా వెళ్లకుండా ఉండే పరిస్థితి కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తుంది.

అయితే, పోలీసులు స్టేషన్లు, పోలీసులు చట్టాలకు అతీతమైనవి కావనే విషయాలు అట్టడుగు ప్రజల్లోకి ఇంకా వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయి. పోలీసులు, పోలీసు వ్యవస్థ ప్రజల రక్షణ కోసమే అనే విషయం తెలియాలంటే ముందు సామాన్య ప్రజానీకానికి భారత చట్టాల గురించి కూడా కొన్ని విషయాలైనా తెలియాలి. అలా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం, పాలకులపై ఉంటుంది.

పోలీసులు స్టేషన్ లోనే అక్కడకు వచ్చిన వారితో దురుసుగా ప్రవర్తించిన ఘటనలు ఇప్పటివరకు చాలా జరిగాయి. ఇలాంటి సమయంలో ఫోన్ లో ఫోటోలు, వీడియోలు తీస్తే బాధితులపైన కూడా కేసులు పెట్టిన సంఘటనలు కూడా ఉన్నాయి. అసలు పోలీసు స్టేషన్ లో ఫోటోలు, వీడియోలు తీసుకోవచ్చా? పోలీసులు దీనికి అనుమతి ఇస్తారా? ఇలా చేయడానికి చట్టబద్దత ఏమైనా కల్పించారా? వీడియోలు తీస్తే తిరిగి పోలీసులు కేసులు పెట్టవచ్చా? ఇలాంటి విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

**అధికారిక రహస్యాల చట్టం 1923**

పోలీసులు, పోలీస్ స్టేషన్ లు అంటే భయపడవద్దని చాలా సార్లే పోలీసు ఉన్నతాధికారులు చెప్పారు. నిజమే పోలీసులకు భయపడాల్సిన అవసరం లేదు. చట్టం ముందు అందరూ సమానమే. పోలీసు స్టేషన్ లోనే ఫోటోలు, వీడియోలు తీసుకోవచ్చు. ఇది ఏలాంటి నేరమూ కాదు. ఇది మనం చెప్పుకుంటున్న విషయం కాదు.. కోర్టులు కూడా ఈ విషయాన్ని ప్రస్తావించాయి. దీని కోసం ప్రత్యేక చట్టం కూడా ఉంది. ఇప్పటికే ఇలాంటి కేసులపై కోర్టులు తీర్పులను ఇచ్చాయి. ఇప్పటికీ న్యాయవ్యవస్థ ఈ అంశంపై దృష్టి సారించింది. అధికారిక రహస్యాల చట్టం–1923 ప్రకారం పోలీసు స్టేషన్‌లలో ఫోటోలు, వీడియోలు తీయడం నేరం కాదని బాంబే హైకోర్టు తీర్పు ఇచ్చింది. కాబట్టి, చట్టపరంగా చెప్పాలంటే, పోలీసు స్టేషన్‌ల లోపల పోలీసుల వీడియో రికార్డింగ్‌లు అనుమతించాలి.

**పోలీసు సంభాషణలు కూడా రికార్డు చేయవచ్చా?**

అలాగే, పోలీస్ స్టేషన్‌లో సంభాషణలను రికార్డ్ కూడా చేయవచ్చు. అధికారిక రహస్యాల చట్టం ప్రకారం పోలీస్ స్టేషన్ 'నిషేధించబడిన ప్రదేశం' కాదు కాబట్టి, పోలీస్ స్టేషన్ లోపల వీడియో రికార్డింగ్ చట్టం ప్రకారం నేరం కాదు. అక్కడ పోలీసులతో మాట్లాడే సంభాషణలు కూడా రికార్డు చేయవచ్చు. కానీ, ఇది వారి డ్యూటీకి ఆటంకం కలిగించే విధంగా ఉండకూడదనే విషయాలు కూడా గుర్తించాలి.

**పోలీసులు గోప్యత హక్కును లేవనెత్తితే..**

ఇక్కడ పోలీసులు తమ గోప్యత హక్కును కూడా ప్రస్తావించవచ్చు. అంటే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 మనకు జీవించే హక్కు, స్వేచ్ఛను హామీ ఇస్తుంది. ఇందులో గోప్యత హక్కు కూడా ఉంది. ఇక్కడ గుర్తించాల్సిన అసలు విషయం ఏమిటంటే ఒక పోలీసు అధికారి గోప్యత హక్కును అనుభవిస్తున్నప్పటికీ, పబ్లిక్ సర్వెంట్‌గా విధుల్లో ఉన్నప్పుడు అతని చర్యలు అటువంటి హక్కు ద్వారా రక్షణ ఉండదు. కాబట్టి పోలీసు అధికారిని వీడియో రికార్డ్ చేయడం అనేది ఆర్టికల్ 21 ప్రకారం గోప్యత హక్కును ఉల్లంఘించినట్లు కాదు.

**పోలీసు స్టేషన్ లో వీడియో– బాంబే హైకోర్టు సంచలన తీర్పు**

అధికారిక రహస్యాల చట్టం 1923) ప్రకారం పోలీస్ స్టేషన్ ను 'నిషేధిత ప్రదేశం'గా గుర్తించలేదు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ 2018 లో రెండు పరస్పర సంబంధ వివాదాలను పరిష్కరించడానికి వార్ధాలో జరిగిన చర్చలను రహస్యంగా వీడియో తీసిన ఒక వ్యక్తిపై వార్ధాలో 'గూఢచర్యం' అనే క్రిమినల్ కేసును బాంబే హైకోర్టు కొట్టివేసింది. బాంబే హైకోర్టు నాగ్ పూర్ బెంచ్ తీర్పు ఇచ్చిన ఈ కేసు వివరాలు గమనిస్తే.. జస్టిస్ మనీష్ పీటాలే, జస్టిస్ వాల్మీకిల ధర్మాసనం తన తీర్పులో అధికారిక రహస్యాల చట్టం ప్రకారం నిషిద్ధ ప్రాంతాల జాబితాలో పోలీసు స్టేషన్ లేదని తెలిపింది. అందువల్ల అక్కడ వీడియోలు తీయడం నేరం కాదని పేర్కొంది.

**పోలీసు స్టేషన్ లో వీడియో.. కోర్టులో నిలబడని పోలీసుల కేసు**

మహారాష్ట్రలోని వార్ధాకు చెందిన రవీంద్ర ఉపాధ్యాయకు, వారి ఎదురింటి వారికి ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో వీరు పోలీసు స్టేషన్ కు చేరారు. ఇద్దరు ఒకరిపై ఒకరు కేసులు కూడా పెట్టుకున్నారు. అయితే, వారిద్దరినీ కూర్చోబెట్టి పోలీసు స్టేషన్ లో చర్చలు జరుపుతుండగా దాన్ని ఉపాధ్యాయ సెల్ ఫోన్లో చిత్రీకరించారు. దాంతో అధికారిక రహస్యాల చట్టం కింద ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో కేసు కోర్టుకు చేరగా సంచలన తీర్పు వచ్చింది. కేవలం గూఢచర్యాన్ని నిషేదించాలన్న ఉద్దేశంతో కొన్ని కార్యాలయాలను నిషిద్ధ ప్రాంతాలుగా ఈ చట్టం గుర్తించింది. కాబట్టి అక్కడ ఫొటోలు, వీడియోలు తీయడం నిషేధం. ఈ చట్టంలోని సెక్షన్ 2(8), సెక్షన్ 3లలో ఇందుకు సంబంధించిన వివరాలు ఉన్నాయి. కానీ, ఈ జాబితాలో పోలీసు స్టేషన్ లు లేవు. కాబట్టి అక్కడ వీడియోలు తీయడం నేరం కాదని కోర్టు తీర్పు ఇచ్చింది. కేసును కొట్టివేసింది.

**భారతీయ నాగరిక సురక్షా సంహిత ఏం చెబుతోంది?**

భారత న్యాయ వ్యవస్థలో కొత్తగా ప్రవేశపెట్టిన భారతీయ నాగరిక సురక్షా సంహిత ప్రకారం పోలీసు స్టేషన్లలో సోదాలు, స్వాధీనాలు జరుగుతున్నప్పుడు ఆ దృశ్యాలను మొబైల్ ఫోన్‌లో వీడియో తీయడం తప్పనిసరి. ఈ నిబంధన పోలీసు దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, ఈ వీడియో తీయడం కోసం అనుసరించాల్సిన ప్రామాణిక పద్ధతులు చట్టంలో స్పష్టంగా పేర్కొనలేదు. ఈ కొత్త చట్టం అమలులోకి వచ్చిన తర్వాత, సాక్షుల భద్రతను, వారి సహకారాన్ని దృష్టిలో ఉంచుకొని సాక్షుల రక్షణ పథకాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా అమలు చేయాల్సి ఉంటుంది.

# గణనాథుని ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి





**వినాయక నిమర్జన శోభాయాత్రలో పాల్గొనే వినాయకులకు పూజలు**


**భక్తులందరి కోసం అన్నదాన కార్యక్రమం**

**గత 20 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ప్రముఖ వ్యాపారవేత్త విశ్వనాథం రాఘవేందర్**

**గజానంద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**వికారాబాద్, శుభ తెలంగాణ:** గణనాథుని ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని వికారాబాద్ ప్రముఖ వ్యాపారవేత్త విశ్వనాథం రాఘవేందర్ అన్నారు. మంగళ వారం వినాయకుడి నిమర్జన దినోత్సవం పురస్కరించుకొని వికారాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారిలో గజానంద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నిమర్జనం సందర్భంగా శోభాయాత్రలో పాల్గొనే వినాయకులకు పూజలతో పాటు భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు విశ్వనాథం రాఘవేందర్ మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా ఇలా వినాయకుని నిమర్జనం రోజు శోభయాత్రలో ఉండే వినాయకులన్నిటికీ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దీంతోపాటు ప్రతి ఏటా భక్తుల కోసం ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం కూడా చేపడుతున్నట్లు వివరించారు. ఆ యొక్క గణనాథుని ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండేటట్లు ఇలా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తునట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు వికారాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ విశ్వనాథం సత్యనారాయణ, తెలంగాణ గౌడ సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ మల్లికార్జున గౌడ్, పట్టణ ప్రముఖ వ్యాపారవేత్తలు మల్లికార్జున్, నర్సింలు, జొన్నల రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గణపతి లడ్డు కైవసం చేసుకున్న ముస్లిం యువతి..



**వికారాబాద్, శుభ తెలంగాణ:** హిందువులకు ప్రథమ ఆరాధ్య దైవమైన గణనాథునికి పూజించిన లడ్డు వేలంపాటలో దక్కించుకొని మత సామరస్యం చాటింది ఇర్ఫత్ అనే యువతి. వికారాబాద్ పట్టణంలోని 25వ వార్డు, న్యూ గంజ్ లో మంగళవారం వినాయక నిమజ్జన కార్యక్రమానికి ముందు గణనాథుని వద్ద 11 రోజులుగా పూజలు అందుకున్న తొమ్మిది లడ్డూలకు వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో భక్తులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొనగా 22 వేల రూపాయలకు ఓ లడ్డును ముస్లిం యువతి ఇర్ఫత్ కైవసం చేసుకుంది. కాలనీలోని హిందువులకు ధీటుగా వేలంపాటలో మైనార్టీ యువతి ఇర్ఫత్ పాల్గొనడమే కాకుండా ఓ లడ్డూలు సైతం కైవసం చేసుకోవడం విశేషంగా మారింది. వినాయక ఉత్సవాల్లో మైనార్టీ సోదర సోదరీమణులు పాల్గొనడమే చాలా అరుదు, అందులో వేలంపాటలో హిందువులతో పోటీపడి లడ్డు ప్రసాదము కైవసం చేసుకోవడం నిజంగా అభినందించదగ్గ విషయమని పలువురు చర్చించుకోవడం తో వికారాబాద్ పట్టణంలో ఆదర్శంగా నిలిచారు న్యూ గంజ్ కాలనీ వాసులు. ఈ వేలంపాటలో భాగంగా కమలమ్మ రూ. 35,000/- కు పెద్ద లడ్డును కైవసం చేసుకోగా, రూ. 41,000/- కు కలశాన్ని కూడా దక్కించుకున్నారు. కాగా, ఇతర ఏడు లడ్డులను రూ. 25,555/- కు సి.రమేష్ కుమార్ , రూ. 21,600/- కు కే.విజయ్ కుమార్, రూ. 12000/- కు బీరెల్లి రాజు, 15,000/- కు పీ.లౌక్య, రూ. 18000/- కు పీ.దివ్యశ్రీ, రూ.15600/- కు జీ.బలలింగం, రూ.30,000 కు బీ.దుర్గమ్మ వేలంపాటలో కైవసం చేసుకున్నారు. వేలంపాట కార్యక్రమం ముగిసిన అనంతరం ఆ వినాయక మండపానికి కీలక నిర్వాహకులైన బోండాల జయచంద్ర, ఆయన తల్లి బోండాల లావణ్య ను కాలనీవాసులు సత్కరించారు.

## శంకర్‌పల్లిలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాలను ఎగురవేసిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎంపీడీవో వెంకయ్య గౌడ్**




శంకర్‌పల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో వెంకయ్య గౌడ్, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ జాతీయ జెండాలను ఎగరవేసి సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచిని గుర్తు చేస్తూ చెడుపై పోరాటం చేయాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వీరుల కుటుంబ సభ్యులకు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన నుంచి దేశ ప్రజలకు విముక్తి కలిగింది కానీ తెలంగాణ ప్రజలకు నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కలగలేదన్నారు. మాజీ ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.
తెలంగాణ స్వతంత్ర భారతదేశంలో విలీనమైన
ఈ రోజును తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహించుకోవడం సంతోషకరమని వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, తహశీల్దార్ సురేందర్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## హిందూ ఉత్సవ సమితి వికారాబాద్ (గంగవరం) ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన శోభాయాత్ర స్వాగత కార్యక్రమం..



**వికారాబాద్, శుభ తెలంగాణ** వికారాబాద్ వినాయక నిమజ్జన శోభాయాత్ర స్వాగతం కార్యక్రమంలో భాగంగా హిందూ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో, హిందూ ఉత్సవా కమిటీ అధ్యక్షులు మాధవరెడ్డి, మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్, తెలంగాణ ఉద్యమకారులు టైగర్ భూమొళ్ల కృష్ణయ్య, బిజెపి సీనియర్ నాయకులు కెపి రాజు, అన్నదానం నిర్వాహకులు మా శారద హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్, వికారాబాద్ నియోజకవర్గం బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు, తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రాపై ముఖ్యమంత్రి రేవంత్ కీలక వ్యాఖ్యలు.



**హైదరాబాద్, శుభ తెలంగాణ:** చెరువులు, కుంటలలో అక్రమంగా నిర్మించిన భవనాలను కూల్చివేసే విషయంలో వెనక్కి తగ్గేదే లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైడ్రాపై ఎన్ని విమర్శలు వచ్చినా ముందుకే వెళతామని వివరించారు. ప్రతిపక్ష నేతలు చేస్తున్న విమర్శలను ఆయన కొట్టిపారేశారు. హైడ్రా ఏర్పాటు, కూల్చివేతల వెనక ఎలాంటి రాజకీయ ఉద్దేశాలు తమకు లేవని తేల్చిచెప్పారు. ఈమేరకు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. చెరువుల ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్ టీఎల్), బఫర్ జోన్ లలో కట్టిన బిల్డింగ్ లు ఎంతపెద్ద వారివైనా వదిలిపెట్టబోమని రేవంత్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. ఈ విషయానికి సంబంధించి హైడ్రా ఇప్పటికే పలువురు ఆక్రమణదారులకు, బడాబాబులకు నోటీసులు ఇచ్చిందని గుర్తుచేశారు. హైడ్రా పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన సీఎం%ా% అధికారుల పనిలో తమ జోక్యం ఉండదని వివరించారు. కాగా, ఎఫ్ టీఎల్ పరిధిలోని నిర్మాణాలకు సంబంధించిన యజమానులకు హైడ్రా నోటీసులు పంపించింది. వెంటనే వాటిని కూల్చేయాలని హెచ్చరించింది. లేదంటే తామే రంగంలోకి దిగి వాటిని కూల్చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

## జిల్లాలో వైభవంగా గణేష్ నిమజ్జనం..

**– పాల్గొన్న రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**



**వికారాబాద్, శుభ తెలంగాణ:** వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని వికారాబాద్ పట్టణంలోని ప్రధాన ఆలంపల్లి రోడ్డులో జరుగుతున్న గణేష్ శోభయాత్ర కార్యక్రమంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి మరియు వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ గారితో పాటు హైదరాబాద్ రేంజ్ ఐజి సత్యనారాయణ , జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తో కలిసి వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ , కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికారాబాద్ మున్సిపల్ తరఫున చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత వేదిక నుంచి నిమజ్జనానికి వెళ్తున్న గణనాథులకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక నిమజ్జనం సజావుగా జరిగేందుకు ఆహర్నిశలు కృషి చేస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బందిని మరియు పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ ఇతర శాఖల అధికారులు, సిబ్బందిని స్పీకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మాజీ జెడ్పిటిసి ముక్తహర్ షరీఫ్, కౌన్సిలర్ ప్రభాకర్ రెడ్డి, కమిషనర్ జాకీర్ అహ్మద్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు..









**ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**


**వికారాబాద్, శుభ తెలంగాణ:** ఎంతో మంది త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి, జాతీయ జెండా ఆవిష్కరణ గావించారు. తెలంగాణ గీతాలాపన అనంతరం ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ... స్వేచ్ఛ, స్వాతంత్రం మన సొంతం కావడానికి ఎంతోమంది ఈ గడ్డమీద అసమాన త్యాగాలు చేశారన్నారు. దేశమంతా 1947 ఆగస్టు 15 న స్వాతంత్ర సంబరాలు జరుపుకుంటుంటే, హైదరాబాద్ ప్రజలు మాత్రం స్వేచ్ఛా స్వాతంత్రానికి పోరాడుతూనే ఉన్నారని ఆయన తెలిపారు. నిజాం నిర్బంధానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు చైతన్యవంతులై సాయుధ రైతాంగ పోరాటం చేసి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయ హస్తం హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ హామీల అమలుకు గ్రామాల్లో , వార్డుల్లో సభలు ఏర్పాటు చేసి లబ్ధిదారుల నుండి 2 లక్షల 84 వేల లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించి వివిధ పథకాలకు అర్హులైన వారిని గుర్తించడం జరుగుతుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద ఇప్పటికే 1 కోటి 79 లక్షల మంది మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని పొందారని, దీని వల్ల మహిళలకు 65 కోట్ల రూపాయల ఆదా అయ్యారని తెలిపారు. అదే విధంగా 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ ను అందించే దిశగా ఇప్పటికీ 1 లక్షా 20 లబ్ధిదారులను గుర్తించి 1 కోటి 73 లక్షల రూపాయల గ్యాస్ సబ్సిడీ అందించడం జరిగిందని ఆయన తెలిపారు. గృహ జ్యోతి పథకం ద్వారా సున్నా బిల్లు వచ్చిన లబ్ధిదారులకు ఆగస్టు వరకు 1 లక్షా 26 వేల వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇవ్వడం జరిగిందని, విద్యుత్తు అందించిన డిస్కంలకు 12 కోట్ల 53 లక్షల రూపాయలను ప్రభుత్వం చెల్లించిందని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీల మేరకు 2 లక్షల రుణ మాఫీ మేరకు 1 లక్షా 9 వేల మంది రైతులకు 905 కోట్ల రూపాయల రుణ మాఫీ చేయడం జరిగిందని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంలో భాగంగా 3,200 మంది చికిత్సలు చేయడం జరిగిందని దీనికి ప్రభుత్వం 4 కోట్ల 60 లక్షల రూపాయలను చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో భాగంగా 1062 పాఠశాలలకుగాను 924 పాఠశాలల్లో పనులు ప్రారంభించి 792 పాఠశాలల్లో అన్ని రకాల పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. మిగతా పాఠశాల పనులు పురోగతిలో ఉన్నాయి. వీటికి 17 కోట్ల 23 లక్షల రూపాయలను చెల్లించడం జరిగిందని తెలిపారు.

భారీ వర్షాల కారణంగా జిల్లాలో 337 ఇళ్ళు దెబ్బతినగా ఒక్కో ఇంటికి 16,500 చొప్పున మొత్తం 55 లక్షల 60 వేల రూపాయలను తక్షణ సహాయం కింద అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుటకు అందరి సహకారం కావాలని ఆయన ఆకాంక్షించారు. కలెక్టరేట్ లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా సంఘం లక్ష్మి భాయ్ , కొత్తగడి సాంఘిక సంక్షేమ, సంగం లక్ష్మీబాయి, మైనార్టీ గురుకుల పాఠశాల, బండి వెనుకచర్ల గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినిల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థినిలకు సభాపతి చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. అదేవిధంగా జిల్లాలోని 278 మహిళా స్త్రీనిధి కింద సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 26 కోట్ల 76 లక్షల రూపాయలను, ప్రధానమంత్రి స్వానిధి కింద బ్యాంకు లింకేజీ కింద 15 కోట్ల రూపాయల చెక్కులను సభాపతి అందజేశారు. తెలంగాణ ప్రజాపాల దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, పరిగి , తాండూర్, చేవెళ్ల శాసనసభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో కుక్కల జనన నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టాలి...





**-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్, శుభ తెలంగాణ:** జిల్లాలో కుక్కల జనన నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పశుసంవర్ధక శాఖ అధికారులతో కుక్కల జనన నియంత్రణపై చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా సమీకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో కుక్క కాటుతో ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారని, కుక్కల బెడదతో ప్రజలు ఎంతగానో భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. కుక్కల ఉత్పత్తిని తగ్గించే దిశగా జిల్లాలో జంతు జన నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చేసి కుక్కలకు సంతానోత్పత్తి జరగకుండా ఆపరేషన్ నిర్వహించేందుకు సన్నాహాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఆపరేషన్లకు సంబంధించి టేబుల్స్, లైట్లు సమకూర్చుకోవడంతోపాటు ఆపరేషన్ థియేటర్లో ఏసి ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాల పెద్ద మొత్తంలో కుక్కలను పట్టుకొని జంతు జనన నియంత్రణ కేంద్రాలకు తరలించాలని ఆయన తెలిపారు. రెండు రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేసి సెప్టెంబర్ 20 తేదీ నుండి సంతానోత్పత్తి నిరోధక శస్త్ర చికిత్సలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఆపరేషన్లకు కావలసిన పరికరాలను, ఇంజక్షన్లు, మందులను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. జూమ్ మీటింగ్ లో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డివిహెచ్ఓ సదానందం, తాండూర్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ లు ఉన్నారు.

# రికార్డ్‌ని బీట్ చేసిన బాలాపూర్ లడ్డు..

**హైదరాబాద్, శుభ తెలంగాణ :** హైదరబాద్ లో ఓ వైపు గణపతి నిజమజ్జనం వేడుక అంగరంగ వైభవంగా సాగుతోంది. మరోవైపు ఖైదరాబాద్ వినాయకుడు గంగమ్మ చెంతకు శోభాయత్రగా పయనం అయ్యాడు.. ఇదే సమయంలో బాలాపూర్ గణేశుడితో పాటు పది రోజులు భక్తులతో పూజలను అందుకున్న లడ్డూ రికార్డ్ ధర పలికింది. ఈ ఏడాది బాలాపూర్ లడ్డూని బిజేపీ సీనియర్ నేత కొలను శంకర్‌రెడ్డి దక్కించుకున్నారు. వేలం పాటలో గత రికార్డ్ ని బీట్ చేస్తూ 30 లక్షల వెయ్యి రూపాయలకు శంకర్ రెడ్డి దక్కించుకున్నారు. ఈ ఏడాది బాలాపూర్ లడ్డూ వేలం పాట నిబంధనల్లో కొన్ని మార్పులు చేశారు. లడ్డు వేలం పాటలో పాల్గొనడానికి, దక్కించుకోవడానికి ఈ ఏడాది డిపాజిట్ తప్పని సరి చేశారు. అది కూడా గత ఏడాది లడ్డు ధరైన రూ. 27 లక్షల రూపాయలు డిపాజిట్ చేయడం అనే నిబంధన పెట్టారు. దీంతో ఈ లడ్డుని దక్కించుకోవాడానికి చైతన్య స్టీల్స్ అధినేత లింగాల దశరథ్ గౌడ్, సాహెబ్ నగరానికి చెందిన అర్బన్ గ్రూప్ అధినేత ప్రణీత్ రెడ్డి, బాలాపూర్ కి చెందిన బిజేపీ సీనియర్ లీడర్ కొలన్ శంకర్ రెడ్డి , నాదర్గుల్ కి చెందిశ్రీ గీతా డైరీ అధినేత లక్ష్మీనారాయణలు వేలం పాటలో పాల్గొనడానికి కావాల్సిన డిపాజిట్ కట్టారు. చివరికి శంకర్ రెడ్డి బాలాపూర్ లడ్డూని 30లక్షల ఒక వెయ్యి రూపాయలకు లడ్డూను సొంతం చేసుకున్నారు.

రికార్డుల వేల

తెలుగు రాష్ట్రాల్లో కనివినీ రీతిలో ఓ వైపు గణపతి విగ్రహాల నిమజ్జనం కోసం గణేష్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా సాగుతోంది. మరోవైపు అనేక ప్రాంతాల్లో లడ్డూ వేలం పాటలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే అందరి దృష్టి బాలాపూర్ లడ్డు వేలం పాట వైపే ఉండగా.. తాజాగా



భాగ్యనగరంలోనే రికార్డ్ స్థాయిలో వేలంపాట సాగింది. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీర్తి రిచ్మండ్ విల్లాస్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. వినాయక నిమజ్జనానికి ముందు నిర్వహించిన లడ్డూ వేలం పాట అదరహో అనిపించింది. గతేడాది రికార్డును బ్రేక్ చేసిన కీర్తి రిచ్మండ్ విల్లాస్ గణేషుడి లడ్డు ఏకంగా కోట్లు పలికింది. ఇక్కడ గణపతి లడ్డూ ధర 1. 87 లక్షల రూపాయిలు పలికింది.ఈ లడ్డూని 25మంది సభ్యులు బృందంగా ఏర్పడి దక్కించుకున్నారు. లడ్డూ వేలం పాటలో వచ్చిన డబ్బుతో ట్రస్ట్ పేదలకు సహాయం చేయనుంది. ఈ డబ్బులతో పేద ప్రజలు, హాస్టల్స్‌లోని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించనున్నారని ట్రస్ట్ సభ్యులు చెబుతున్నారు. అయితే గత ఏడాది లడ్డూ ప్రసాదం 1 కోటి 26 లక్షల రూపాయల పలకగా.. ఈ సారి ఆ రికార్డును బ్రేక్ చేసింది.

## అన్ని దానాలలో అన్నదానం చాలా గొప్పది




**వికారాబాద్, శుభ తెలంగాణ** వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గణేష్ నిమర్జన ఉత్సవాల సందర్భంగా రామయ్య గూడ రోడ్డులో గల నందిని లేడీస్ ఎంపోరియం వారి ఆధ్వర్యం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అన్ని దానాలలో కన్నా అతి గొప్ప దానం అన్నదానం , అన్నదానం వలన పుణ్యం వస్తుందని ప్రతి ఒక్కరూ అన్నదానం చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అన్నదాతలు శివరాజ్ గౌడ్ ,దయాకర్ అమరేందర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## లడ్డు వేలం పాట రూ. 2 లక్షల 22 వేల 222 నగదును అందజేసిన బిజెపి మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్నా, మన సంస్కృతి రెస్టారెంట్ యజమాని నరసింహారెడ్డి



**చేవెళ్ల , శుభ తెలంగాణ:**శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి 13, 14 వార్డులలో వివేకానంద యువజన సంఘం ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గత సంవత్సరం 2023లో వేలం పాట నిర్వహించారు. వేలం పాటలో మొదటి లడ్డూను రూ. 2 లక్షల 22 వేల 222 లకు బిజెపి మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్నా, మన సంస్కృతి రెస్టారెంట్ యజమాని నరసింహారెడ్డిలు కలిసి లడ్డును కైవసం చేసుకున్నారు. రెండవ లడ్డును రిపోర్టర్ రాజశేఖర్ లక్ష 11 వేల 111 లకు కైవసం చేసుకున్నారు. మంగళవారం వినాయక నిమజ్జనం రోజున యువజన సంఘం సభ్యులకు వారు నగదును అందజేశారు. యువజన సంఘం సభ్యులు నగదును అందజేసిన వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాసుదేవ్ కన్నా మాట్లాడుతూ హిందూ సాంప్రదాయ పరంగా ప్రజలంతా ఒకచోట కలిసి జరుపుకునే పండగ వినాయక చవితి అని, అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని పంచే గణనాథునికి చల్లని ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని అన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో, పాడిపంటలతో ఉండాలని కోరుకున్నారు.

## లడ్డూను దక్కించుకున్న కుక్క

**వరంగల్, శుభ తెలంగాణ :** గణపతి లడ్డు అనగానే. లడ్డు దక్కించుకోవడం కోసం భక్తులు లక్షలు వెచ్చించి వేలంపాటలో పాల్గొంటారు. అలాంటిది లక్కీ డ్రా లడ్డు దక్కించుకోవడం అంతకంటే అదృష్టం మరొకటి ఉండదు. కానీ వరంగల్ లో ఓ శునకం లక్కీ డ్రాలో గణపతి లడ్డూను కైవసం చేసుకుంది.హనుమకొండ నగరంలోని యూనివర్సిటీ డబ్బాల వద్ద హనుమాన్ భజన మండలి పేరుతో 28 సంవత్సరాలు గణపతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అయితే ప్రతి సంవత్సరం లడ్డును వేలం పాట వేయకుండా 51 రూపాయలు చెల్లించి లక్కీ డ్రా నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఈ సారి లక్కీ డ్రా నిర్వహించారు. హనుమాన్ నగర్ కాలనీకి చెందిన పోలాస వాణి, రాజేష్ దంపతులు కుటుంబ సభ్యుల పేర్లతో కూడా లక్కీ డ్రా లో పాల్గొన్నారు. వాణి, రాజేష్ దంపతులు ఓ శునకాన్ని పెంచుకుంటున్నారు. శునకానికి సోను అనిపేరు పెట్టారు. ఇంట్లో కుటుంబ సభ్యులతో సమానంగా సోనును వారు చూసుకుంటున్నారు. లడ్డూ లక్కీ డ్రాలో శునకం సోను పేరు మీద 28 కిలోల లడ్డు దక్కించుకుంది. దీంతో కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేవు. శునకాన్ని గణపతి మండపం వద్దకు తీసుకువెళ్ళి లడ్డూను ఇంటికి తీసుకువచ్చారు.. ఇంటి యజమాని రాజేష్. మా సోను పేరు మీద లడ్డు గెలుచుకోవడం ఆనందంగా ఉందని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.గత ఏడాది గణపతి ఉత్సవాల్లో వాణి, రాజేష్ దంపతుల కూతురు వర్ష పేరు మీద లక్కీ డ్రాలో లడ్డూ దక్కించుకున్నారు. ఈసారి వారి ఇంట్లో శునకం పేరు మీద లడ్డూ రావడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం

## ఎమ్మెల్యే వివేకానందను ఉరికించి కొడతాం

**మేడ్చల్, శుభ తెలంగాణ :** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్ పై మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఫైర్ అయ్యారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో అయన మాట్లాడారు. కుత్బుల్లాపూర్ గల్లీల్లో వివేక్ ను ఉరికించ్చి కొడుతాం. మా సీఎం రేవంత్ రెడ్డి పై మాట్లాడే ముందు ఒళ్లు దగ్గర పెట్టుకోనని హెచ్చరించారు. టిడిపిలో గెలిచి బీఆర్ఎస్ పార్టీలోకి పిరాయించిన నీకు మా నాయకులపై మాట్లాడే అర్హత లేదు. ఎన్నికల ముందు నువ్వు నాపై దాడికి వచ్చినవ్. నాకు సంస్కారం ఉండి నీపై తిరిగి దాడి చేయలేదు. రాష్ట్రంలో భద్రత గురించి నువ్వా మాట్లాడేది. నీ భాష మార్చుకోకపోతే కుత్బుల్లాపూర్ లో తిరగనియ్యమమని అన్నారు.

## ఖమ్మంలో ప్రజాపాలన దినోత్సవం

**ఖమ్మం, శుభ తెలంగాణ :** పరేడ్ గ్రౌండ్ కు చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి జిల్లా కలెక్టర్ జిల్లా పోలీస్ కమిషనర్ జిల్లా ప్రజా ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా నా హృదయపూర్వక శుభాకాంక్షలు. చరిత్రలో 1948 వ సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీకి ఒక విశిష్టత ఉంది. 76 సంవత్సరాల క్రితం ఇదే రోజున మన తెలంగాణ, నాటి హైదరాబాద్ సంస్థానం రాజుల పాలన నుండి భారతదేశంలో అంతర్భాగంగా మారి ప్రజాస్వామ్య ప్రజాపాలన దశలోకి పరివర్తన చెందింది. తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను పొందడం కోసం ఆనాటి యావత్ సమాజం ఉద్యమించింది. ఖమ్మం జిల్లా రాష్ట్రం లో జరిగిన అన్ని సాహిత్యం సాంస్కృతిక పోరాటాల లో ముందు ఉంది. అది శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాష నిలయం పూనిక తో మొదలైన గ్రంధాలయ ఉద్యమం మూడవ ఆంధ్ర మహాసభ ల నిర్వాహన గ్రంధాలయ ఉద్యమ సదస్సులు ఖమ్మం మధిర కేంద్రంగా జరిగాయి. ఖమ్మం భౌగోళికంగా ఒక నాడు వరంగల్ జిల్లాలో భాగం అయిననప్పటికీ యాభై ల తర్వాత జిల్లా ఆవిర్భవించిన క్రమం లో ఈ ప్రాంతానికి ఒక వెసులుబాటు ఉంది.

# అల్లం రసం తాగితే బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు



అల్లం అనేక ఆరోగ్య ప్రయోజనాలను చేకూర్చుతుంది. అల్లంలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కీళ్లనొప్పులతో బాధపడేవారికి ఉపశమనం కలిగిస్తుంది. అలాగే కీళ్ల కదలికను పెంచుతాయి.గుండె సంబంధిత సమస్యలను నివారించుతుంది.అల్లం గుండెపోటు, స్ట్రోక్‌ల ప్రమాదాన్ని తగ్గించడంలో మేలు చేస్తుంది. అంతేకాకుండా రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. కాగా ఇన్ని ప్రయోజనాలున్న అల్లాన్ని మన భారతీయులు కూరలో వాడుతారన్న విషయం తెలిసిందే. ఈ అల్లం లేకపోతే కర్రీ టేస్టే రాదు. అయితే యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఈ అల్లం రసం క్రమం తప్పకుండా తాగినట్లైతే సంపూర్ణ ఆరోగ్యం మీ సొంతమవుతుందని తాజాగా వైద్య నిపుణులు చెబుతున్నారు. దినచర్యలో అల్లం రసాన్ని భాగం చేసుకోవడం వల్ల బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అల్లం రసాన్ని శక్తివంతమైన ఆరోగ్య టానిక్‌గా భావిస్తారు. ఇది తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇమ్యూనిటి పవర్ పెరుగుతుంది. షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. అల్లంలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు బాడీలోని మంటను తగ్గించడానికి ఎంతగానో మేలు చేస్తుంది. కండరాల నొప్పి, వాపు వంటి సమస్యలను దూరం చేస్తుంది. అల్లంలో ఉండే యాంటీ యాక్సిడెంట్లు ఇమ్యూనిటీ పవర్ ను పెంచడంలో సహాయపడుతుంది. బాడీని ఇన్ఫెక్షన్ల బారి నుంచి తప్పిస్తుంది. అజీర్ణం, వికారం, ఉబ్బరం, జీర్ణశయాంతర బాధ లక్షణాలను తగ్గించడానికి మేలు అల్లం రసం సూపర్ మెడిసిన్‌లా ఉపయోగపడుతుంది.

# బ్లాక్ రైస్‌తో అనేక ప్రయోజనాలు



చాలా మంది బ్రౌన్ రైస్ తినడానికి ఎక్కువగా ప్రిఫరెన్స్ ఇస్తుంటారు. ఎందుకంటే వీటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. జీర్ణ సమస్యలున్నవారు ఈ రైస్‌ను ఎక్కువగా తీసుకుంటారు. అయితే బ్రౌన్ రైసే కాకుండా బ్లాక్ రైస్ తీసుకుంటే ఏమైనా బెనిఫిట్స్ ఉన్నాయా? ఆరోగ్యానికి మంచిదేనా? హార్ట్ ఎటాక్, వెయిట్ లాస్ వంటి సమస్యలు దూరం అవుతాయా? మరీ నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు చూద్దాం.. తెల్ల బియ్యం తినడం కన్నా బ్లాక్ రైస్ తినడం మేలని అంటున్నారు నిపుణులు. వైట్ రైస్ లో కార్బో హైడ్రేట్స్ అధికంగా ఉంటాయి. దీంతో బరువు పెరగడానికీ, రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడానికి అవకాశం ఉంటుంది. ఆంథోసైనిన్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే బ్లాక్ రైస్ దీర్ఘకాలిక వ్యాధులను నివారిస్తాయి. మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడంలో ఎంతగానో ఉపయోగపడతాయి. నల్ల బియ్యంలో విటమిన్ ఇ, ఐరన్ జింక్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. బ్లాక్ రైస్ తింటే ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న ఫీలింగ్ ఉంటుంది.నల్లబియ్యం షుగర్ లెవల్స్‌ను కంట్రోల్ చేస్తాయి. సడన్‌గా చక్కెర స్థాయిలను పెంచవు. కాగా ఈ రైస్‌ను షుగర్ పెషెంట్లు వరంలా పరిగణిస్తారు. ఫైబర్ పుష్కలంగా ఉండే నల్లబియ్యం ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రక్త సరఫరా సాఫీగా సాగుతుంది. ముఖ్యంగా ఇవి గుండె పనితీరును ప్రోత్సహించడంలో చాలా మేలు చేస్తాయి.వీటిలో అమైనో ఆమ్లాలు, విటమిన్ సి, విటమిన్ ఇ, విటమిన్ బి, జింక్, మెగ్నీషియం, మాంగనీస్, పొటాషియం, ఐరన్, భాస్వరం, కాల్షియం, రాగితో పాటు ఫ్లేవనాయిడ్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. తద్వారా ఎన్నో రోగాలకు చెక్ పెట్టొచ్చు. బ్లాక్ తిన్నట్లైతే వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తాయి. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. అంతేకాకుండా కంటి చూపు మెరుగుపడుతుంది.

# ఆలస్యంగా టిఫిన్ చేసేవారు ఈ విషయాలు తప్పక తెలుసుకోండి!



'ఆరోగ్యమే మహాభాగ్యం' అన్న పెద్దల మాటలో వంద శాతం వాస్తవం ఉంది. కానీ ప్రస్తుత రోజుల్లో బిజీ షెడ్యూల్ కారణంగా తిండి మీద దృష్టి పెట్టడం లేదు. సరైన సమయానికి ఫుడ్ తీసుకోకుండా, వ్యాయామాలు చేయకుండా ఎంతో మంది అనారోగ్య సమస్యలను కొనితెచ్చుకుంటున్నారు. అయితే మారుతున్న జీవనశైలి రీత్యా.. ఉరుకుల పరుకుల జీవితంలో ఫాస్ట్‌గా ఆఫీసుకెళ్లాలనే ఆరాటంతో మార్నింగ్ టిఫిన్ చేయడం మానేస్తున్నారు. కాగా ఈ అలవాటు ఆరోగ్యానికి పెద్ద ప్రమాదమే తెచ్చిపెడుతుందంటున్నారు నిపుణులు. ఫ్రాన్స్‌లోని వర్సిటీ సోర్బన్ ప్యారిస్ నోర్డ్ వైద్యులు నిర్వహించిన తాజా అధ్యయనం ప్రకారం.. మార్నింగ్ 8 గంటలకు అల్పాహారం తీసుకోకపోతే గుండె సమస్యతలు ఎక్కువగా వచ్చే చాన్స్ ఉందని షాకింగ్ విషయాలను బయటపెట్టింది. మార్నింగ్ 8 గంటలకు టిఫిన్ చేసే వారితో పోల్చినట్లైతే 9 గంటలకు తినేవారిలో హార్ట్ ఎటాక్ ప్రాబ్లమ్స్ తలెత్తే చాన్స్ 6 శాతం ఉందని తెలిపారు. అలాగే రాత్రి 9 గంటలకు డిన్నర్ చేసినా మహిళల్లో స్ట్రోక్ వంటి సెరెబ్రోవాస్కులర్ వ్యాధి వచ్చే అవకాశం 28 శాతం ఉందని వెల్లడించారు. కాగా మార్నింగ్ 8, నైట్ 8 కల్లా టిఫిన్, భోజనం చేయడం ఆరోగ్యానికి మేలని నిపుణులు చెబుతున్నారు. ఆలస్యంగా టిఫిన్ చేసే వారిలో మధుమేహం కూడా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇందులో భాగంగా 1,03,312 మందిని పరిగణలోకి తీసుకొని వారి ఆహార అలవాట్లను విశ్లేషించారు. ఇందులో 9 గంటల తర్వాత అల్పాహారం తీసుకునే వారిలో టైప్ -2 డయాబెటిస్ ముప్పు అధికంగా ఉన్నట్లు తేలింది.

# సాల్ట్ వాటర్ తీసుకుంటే ఇన్ని లాభాలా?



ప్రతి భారతీయుల వంటకాల్లో ఉప్పు ముఖ్యపాత్ర పోషిస్తుంది. ఆహారాన్ని రుచిగా మార్చడంతో పాటు ఉప్పు ఆరోగ్యాన్ని కాపాడటంలో మేలు చేస్తుంది. బాడీని ఫిట్‌గా ఉంచడంలో, ఆరోగ్యంగా ఉంచటానికి శరీరానికి సరైన సోడియం అందించడంలో బాగా ఉపయోగపడుతుంది. పలు ఆహారాలను స్టోర్ చేయడానికి సాల్ట్‌ను వాడుతారు. అయితే ఉప్పును పరిగడుపున తీసుకుంటే బోలెడన్నీ లాభాలున్నాయంటున్నారు నిపుణులు. ఓ చిటికెడు సాల్ట్ ను వాటర్‌లో వేసి.. నైట్ అంతా అలాగే ఉంచి మార్నింగ్ గోరువెచ్చటి వాటర్‌లో యాడ్ చేసి పరిగడుపున తాగితే అనేక బెనిఫిట్స్ ఉన్నాయి. జీర్ణ సమస్యలు తొలగిపోతాయి. చర్మ సమస్యలు తొలగిపోవడమే కాకుండా షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. సాల్ట్ వాటర్ వల్ల మంచి నిద్ర కూడా పొందవచ్చు. ఎండలో బయట తిరిగి వచ్చాక.. బాడీ డిహైడ్రేట్ అయితే ఒక గ్లాస్ సాల్ట్ వాటర్ తీసుకుంటే చాలు మంచి రిజల్ట్ ఉంటుంది. అంతేకాకుండా నోట్లో ఉండే బాక్టీరియా నాశనమవుతుంది. 10 నిమిషాలు ఉప్పు నీటిలో పాదాలు ఉంచినట్లైతే పాదాల సమస్యలకు చెక్ పెట్టొచ్చు. శ్వాసకోశంలో వాపు సమస్యతో బాధపడుతోన్న వారు సాల్ట్ వాటర్ తాగితే తగ్గుతుంది. గొంతు నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. ఎలక్ట్రోలైట్స్ సమతుల్యంగా ఉంటాయి.

# ఎండుమిర్చితో ఆరోగ్య ప్రయోజనాలు

భారతీయులు వంటకాల్లో కారాన్ని ఎక్కువగా వాడుతుంటారు. ఎండుమిర్చి కారాన్ని తింటే కడుపులో మంట వస్తుందని పలు ప్రాంతాల వారు కారం వాడకాన్ని తగ్గించారు.ప్రజెంట్ డేస్‌లో చాలా మంది చప్పగా తినడానికి అలవాటు పడిపోతున్నారు. కానీ ఎండుమిర్చి కారం తింటే అనేక లాభాలు ఉన్నాయే తప్ప నష్టాలేమీ లేవంటున్నారు నిపుణులు. కారం తినడం వల్ల 12 అద్భుత ప్రయోజనాలు ఉన్నాయి. ఎండుమిర్చి కారం తింటే మెటబాలిజాన్ని పెంచుతుంది. కేలరీలు ఫాస్ట్‌గా కరిగేలా చేస్తుంది. ఎండుమిర్చిలోని క్యాప్సైసిన్, బాడీలోని వాపును తగ్గించడంలో మేలు చేస్తుంది. విటమిన్ ఎ, సి, ఇ యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఈ కారం కెలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో, గుండె ఆరోగ్యాన్ని పెంచడంలో బాగా ఉపయోగపడుతుంది. జీర్ణ రసాలను ఉత్పత్తి చేసి స్మూత్ జీర్ణక్రియకు ఎండుమిర్చి సహకరిస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. అధిక బరువుతో బాధపడేవారికి ఎండుమిర్చి ఒక వరం. కారం తింటే కొవ్వు కరిగిపోతుంది. ఆకలిని నియంత్రిస్తుంది. అలాగే క్యాప్సైసిన్ కారణంగా మిరపకాయను నొప్పి తగ్గించే క్రీముల్లో ఉపయోగిస్తారు. షుగర్ లెవల్స్‌ను కంట్రోల్ చేయడంలో, ఇన్సులిన్ స్థాయిలను అదుపులో ఉంచడంలో, ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్నికాంతివంతంగా ఉంచడంలో ఎంతో మేలు చేస్తాయి. అలర్జీని తగ్గిస్తుంది.ఎండుమిర్చి మనోధైర్యాన్ని పెంచుతుంది.



Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana. Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110